మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ష్లీజ్, సబ్స్క్రైబ్, లైక్.

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 10 | సంచిక 299 | కర్నూలు | బుధవారం నవంబర్26 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

విలేకరులు కావలెను
శ్రీచక్ర
SREECHAKRA NewsTV
మీ..
డాక్టర్ హరినాథరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్
9848334101
8333000509

## రాయలసీమలో ఉద్యాన పంటల అభివృద్ధిపై సర్కార్ ఫోకస్



అమరావతి, నవంబర్ 25: రాయలసీమలో హార్టికల్చర్ పంటల సాగుకు సబ్సిడీలు, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్‌తో చేయూతను ఇచ్చే అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఉద్యానవన పంటల ద్వారా రాయలసీమ రైతుల ఆదాయం పెంచేందుకు ప్రణాళిక అమలుపై మంత్రులు, అధికారులతో సీఎం సమావేశమయ్యారు. కేంద్ర ప్రభుత్వ పథకమైన పూర్వోదయ పథకంలో భాగంగా రాయలసీమలో ఉద్యాన పంటల అభివృద్ధిపై సమావేశంలో చర్చించారు. రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో 92 క్లస్టర్ల ద్వారా హార్టికల్చర్ సాగును ప్రోత్సహించేలా ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తోంది. 5.98 లక్షల మంది ఉద్యాన రైతులకు మరింత లబ్ధి కలిగేలా ప్రణాళికను సిద్ధం చేస్తోంది. డ్రిప్, సాగునీరు, రవాణా, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, పంచాయతీ రాజ్ రోడ్లు, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు, గోడౌన్లు, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించం ద్వారా హార్టికల్చర్ రైతుల ఆదాయం పెంచేందుకు చర్యలు చేపట్టింది. మారుతున్న ఆహారపు అలవాట్లు, డిమాండ్ ఉన్న పంటల సాగు, టెక్నాలజీ వాడకం వంటి అంశాలను పరిగణలోకి తీసుకుని హార్టికల్చర్ పంటలకు ప్రోత్సాహం కల్పించే దిశగా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది. ఈ సమావేశానికి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## త్యాగధనుల సంకల్పం నెరవేరింది



అయోధ్య: రామాలయ నిర్మాణం కోసం ఎందరో త్యాగాలు చేశారని, వారి ఆత్మలు ఈరోజు సంతోషంగా ఉంటాయని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భాగవత్ అన్నారు. అయోధ్యలో బాలరాముడి ఆలయ శిఖరంపై ప్రధానమంత్రి మోదీతో కలిసి కాషాయ జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ, ఈరోజు ఎంతో శుభదినమని, ఈ క్షణాల కోసం, రామాలయ నిర్మాణం కోసం ఎందరో త్యాగాలు చేశారని, వారి ఆత్మలకు నేటితో శాంతి చేకూరిందని అన్నారు.'మహంత్ రాజచంద్ర దాస్ మహరాజ్, దాల్మియా (వీహెచ్‌పీ సీనియర్ నేత), అశోక్ (అశోక్ సింఘాల్) సహా అనేక మంది సాధువులు, విద్యార్థులు, అన్నిరంగాలకు చెందిన ప్రజలు ప్రాణత్యాగాలు చేశారు. ఆలయ నిర్మాణం కోసం వారు కన్న కలలు నేటికి ఫలించాయి' అని మోహన్ భాగవత్ అన్నారు. ఈరోజుతో ఆలయ శాస్త్రీయ ప్రక్రియ పూర్తయిందని, ధ్వజారోహణ నిర్వహించుకున్నామని పేర్కొన్నారు.రామాలయకోసం 500 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ అనంతరం కాషాయ జెండా, భగవద్ధ్వజం, ధర్మధ్వజం ఈరోజు ఆలయ శిఖరంపై ఆవిష్కృతమైందని మోహన్ భాగవత్ అన్నారు. హిందువులు తమ సత్వగుణాన్ని 500 ఏళ్లుగా చాటుకుంటూ వచ్చారని, ఎట్టకేలకు రామ్‌లల్లా మందిర నిర్మాణం జరిగి బాలరాముడు మన కళ్లముందు ఉన్నారని అన్నారు. సత్యం, ధర్మానికి రామాలయం ప్రతీక అని పేర్కొన్నారు. మన పూర్వీకులు మనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు చెప్పుకునే రోజు ఇదని అన్నారు. ఈదేశంలో పుట్టిన వారంతా మన పెద్దసోదరులని, ఎన్నో అంచనాలతో ప్రపంచం మనవైపు చూస్తోందని, వాటిని సాకారం చేయాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. రామాలయ శిఖరంపై ధ్వజారోహణ కార్యక్రమంలో ఉత్తరప్రదేశ్ గవర్నర్ ఆనందిబెన్ పటేల్, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తదితరులు పాల్గొన్నారు

## బంగాళాఖాతంలో వాయుగుండం

## ఏపీలో 29 నుంచి వర్షాలు..



నైరుతి బంగాళఖాతం, దక్షిణ శ్రీలంక సమీపంలో ఉపరితల ఆవర్తనం అల్ప పీడనంగా మారింది. ఈ అల్ప పీడనం ఉత్తర వాయువ్య దిశగా ప్రయాణించి మరింత బలపడి వాయుగుండంగా మారే ఆవకాశం ఉందని విశాఖపట్నం తుఫాను హెచ్చరికల కేంద్రం అధికారి తెలిపారు. దీని ప్రభావంతో దక్షిణ కోస్తా ప్రాంతంలో విస్తారంగా వర్షాలు పడే అవకాశాలున్నాయన్నారు. గురువారం నుంచి మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని విపత్తుల నిర్వహణ శాఖ హెచ్చరించింది మరోవైపు దక్షిణ అండమాన్, మలక్కా జలసంధి వద్ద ఏర్పడిన ఆల్పపీడనం వాయుగుండంగా మారింది. అండమాన్ ప్రాంతానికి 750 కిలోమీటర్ల దూరంలో ఈ వాయుగుండం కొనసాగుతోంది. రాబోయే రెండురోజుల్లో పశ్చిమ వాయువ్య దిశగా పయనించి, మరింతగా బలపడుతుంది. దీని ప్రభావంతో నవంబర్ 29 నుంచి డిసెంబర్ 2వ తేద వరకు కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు విశాఖపట్నం తుఫాను హెచ్చరికల కేంద్రం తెలిపింది ప్రస్తుతం ఈ వాయుగుండం మలేసియాలోని జార్జ్‌టౌన్‌కు 70 కి.మీ. దూరంలోనూ, ఇండోనేసియాలోని కుటామక్మూర్‌కు 290 కి.మీ. దూరంలోనూ, అండమాన్ నికోబార్ దీవులకు 750 కి.మీ. దూరంలోనూ కేంద్రీకృతమై ఉంది. తాజా పరిస్థితుల నేపథ్యంలో రైతులు అప్రమత్తమై వ్యవసాయ పనుల్లో జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

## రామభక్తుల సంకల్పం సిద్ధించింది: ప్రధాని మోదీ



లక్నో, నవంబర్ 25: భారతీయ సాంస్కృతిక చైతన్యానికి సాక్షిగా అయోధ్య నిలిచిందని దేశ ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. మంగళవారం బాలరాముడి ఆలయ శిఖరంపై జెండాను ఎగురవేసిన అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. జై శ్రీరామ్ నినాదంతో ప్రధాని మోదీ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. రామభక్తుల సంకల్పం సిద్ధించిందన్నారు. రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేడు పూర్ణాహుతి జరిగిందని చెప్పారు.ధర్మ ధ్వజం కేవలం జెండా కాదని..భారత సంస్కృతి పునర్వికాసానికి చిహ్నమని ప్రధాని మోదీ అభివర్ణించారు. సంకల్పం, సఫలతకు ఈ ధ్వజం చిహ్నమని పేర్కొన్నారు. ధర్మ ధ్వజం శ్రీరాముడి సిద్ధాంతాలను ప్రపంచానికి చాటుతుందన్నారు. ధర్మ ధ్వజం ప్రపంచానికి ఒక స్ఫూర్తి, ప్రేరణ ఇస్తుందని స్పష్టం చేశారు. కర్మ,కర్తవ్యాల ప్రాముఖ్యాన్ని ధర్మ ధ్వజం వివరిస్తుందన్నారు. పేదలు,దుఃఖితులు లేని సమాజాన్ని మనం ఆకాంక్షిస్తున్నామని ప్రధాని మోదీ తెలిపారు. ఈ ధ్వజారోహణ కార్యక్రమంతో శతాబ్దాల నాటి గాయాలు మానిపోయాయన్నారు. ఒక వ్యక్తి పురుషోత్తముడిగా ఎలా ఎదిగారో అయోధ్య చెబుతుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

## కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కలిసిన రాష్ట్ర మంత్రి టీజీ భరత్

### రాష్ట్రానికి సంబంధించి పలు ప్రాజెక్టులపై చర్చించిన మంత్రి



ఢిల్లీ, నవంబర్ 25 (శ్రీచక్ర): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అవసరమైన విధంగా పూర్తి సహకారం అందించాలని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కోరినట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ చెప్పారు. మంగళవారం ఢిల్లీలో కేంద్ర మంత్రిని రాష్ట్ర మంత్రి టీజీ భరత్ కలిశారు. పారిశ్రామిక లాజిస్టిక్‌లను బలోపేతం చేయడానికి మరియు రాష్ట్ర ప్రధాన పారిశ్రామిక పార్కుల పోటీతత్వాన్ని పెంచడానికి ఓర్వకల్ మరియు శ్రీ సిటీ వద్ద రైల్వే సైడింగ్‌ల విషయంపై ఆయనతో చర్చించినట్లు తెలిపారు. దీనిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు టీజీ భరత్ పేర్కొన్నారు. అంతేకాకుండా కర్నూలు నుండి విజయవాడకు కొత్త రైలు సౌకర్యం కల్పించాలని కోరినట్లు తెలిపారు. విద్యార్థులు, రోజువారీ ప్రయాణికులు మరియు వ్యాపార వర్గాలకు రైలు సౌకర్యం ఉండటం వల్ల ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఆయనకు వివరించినట్లు తెలిపారు. దీనిపై కర్నూలు ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ఈ విషయంపై కూడా కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు మంత్రి టీజీ భరత్ చెప్పారు. వీటన్నింటినీ పరిశీలించి తగు విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు చెప్పారు.

## కోటి ఉద్యోగాలు, కొత్తగా టెక్ హబ్..

### నితీశ్ క్యాబినెట్ కీలక నిర్ణయాలు

పాట్నా: బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో అఖండ విజయం అనంతరం నితీశ్ కుమార్ మంత్రివర్గం మంగళవారంనాడు తొలిసారి సమావేశమైంది. నితీశ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాబోయే ఐదేళ్లలో రాష్ట్ర యువతకు కోటి ఉద్యోగాలు కల్పించాలని, 'ఈస్టర్న్ ఇండియా టెక్ హబ్'గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలని నిర్ణయించారు. సమావేశానంతరం బిహార్ చీఫ్ సెక్రటరీ ప్రత్యయ్ అమ్రిత్ ఆ వివరాలను మీడియాకు తెలిపారు. విస్తృత ఉద్యోగావకాశాల కల్పన, పారిశ్రామిక అభివృద్ధిపై సమావేశంలో కీలకంగా చర్చ జరిగినట్టు ఆయన చెప్పారు.డిఫెన్స్ కారిడార్, సెమీకండక్టర్ తయారీ పార్క్, గ్లోబల్ కెపాసిటీ సెంటర్లు, మెగా టెక్ సిటీ, ఫిట్‌నెస్ సిటీ ఏర్పాటుతో బీహార్‌ను ఈస్టర్న్ ఇండియా టెక్ హబ్‌గా తయారు చేయాలని సమావేశంలో నిర్ణయించినట్టు సీఎస్ తెలిపారు. న్యూఏజ్ ఎకానమీ కింద రాబోయే ఐదేళ్లలో గ్లోబల్ వర్క్‌ప్లేస్‌గా బీహార్‌ను అభివృద్ధి చేయనున్నామని, ఈ లక్ష్య సాధనకు డెడికేటెడ్ కమిటీలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. స్టార్టప్ డొమైన్‌లో రాష్ట్రంలోని ప్రతిభావంతులు, యువ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే విధంగా ప్రణాళికలు రూపొందించేందుకు ఒక కమిటీని ఇప్పటికే ఏర్పాటు చేశామని తెలిపారు. ఏఐ డొమైన్‌లో కూడా బీహార్‌ను లీడింగ్ స్టేట్‌గా తీర్చిదిద్దనున్నామని, ఇందుకు అవసరమైన ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ మిషన్‌కు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపిందని సీఎస్ తెలిపారు.సోనెపూర్, సీతామర్హితో సహా 12 సిటీల్లో గ్రీన్‌ఫీల్డ్ టౌన్‌షిప్ ప్రాజెక్టులను ప్రారంభించేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. మూతపడిన 9 చక్కెర మిల్లులను పునరుద్ధరించాలని, 25 కొత్త మిల్లలను ఏర్పాటు చేయాలని కూడా క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని చీఫ్ సెక్రటరీ వివరించారు.



## తెలంగాణ పంచాయతీ ఎన్నికల ఉత్కంఠకు తెర

హైదరాబాద్: తెలంగాణ పంచాయతీ ఎన్నికల ఉత్కంఠకు తెరపడింది. తెలంగాణ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ఖరారైంది. ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేయనుంది. ఈ మేరకు సాయంత్రం 6:15 గంటలకు మీడియా సమావేశం నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషన్ తెలిపింది. ఈ మీడియా సమావేశంలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల షెడ్యూల్‌ను రిలీజ్ చేయనున్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచే రూరల్‌లోని 545 మండలాలు, 12733 గ్రామాల్లో ఎన్నికల కోడ్ అమలులోకి రానుంది. డిసెంబర్‌లో మూడు విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం ఏర్పాట్లను పూర్తి చేసింది. ఎన్నికల సిబ్బంది ఎంపిక, పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లను కూడా పూర్తి చేసింది. అందుకు సంబంధించిన షెడ్యూల్‌ను ఈరోజు సాయంత్రం 6:15 గంటలకు ఈసీ విడుదల చేయనుంది.



శ్రీచక్ర

బుధవారం నవంబర్26 2025


# సంపాదకీయం

## రాజ్యాంగంలో భారతీయతపై చర్చ

భారత రాజ్యాంగం, జాతీయ జెండా, కులవ్యవస్థపై రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ అభిప్రాయాలపై ఎప్పుడూ విమర్శలు వినిపిస్తూనే ఉంటాయి. ఈ మూడు ప్రధాన అంశాలపై స్వాతంత్ర్యం నుంచి ఇప్పటిదాకా అనేక సందర్భాల్లో ఆర్ఎస్ఎస్ చాలాసార్లు తన అభిప్రాయాలు మార్చుకుంది."అనేక పశ్చిమ దేశాల రాజ్యాంగాల నుంచి అనేక విషయాలు తీసుకుని వైవిధ్యభరితంగా మన రాజ్యాంగం రూపొందించారు. దాంట్లో మన సొంతం అని పిలవడానికి ఏదీ లేదు. మన జాతీయ లక్ష్యానికి సంబంధించి, మన జీవితాల్లోని ప్రాధాన్యాలకు సంబంధించి ఒక్క పదమన్నా అదులో ఉందా? లేదు.." అని 'బంచ్ ఆఫ్ థాట్స్' పుస్తకంలో సంఘ్ రెండో అధ్యక్షుడు మాధవ్ సదాశివరావ్ గోల్‌వాల్కర్ రాశారు''రేపు అధికారం చేపట్టబోతున్నవాళ్లు మన చేతుల్లో త్రివర్ణజెండా ఉంచుతారు. కానీ దాన్ని హిందువులు ఎప్పుడూ గౌరవించరు, తమ సొంతంగా భావించరు. మూడు అనే పదం మంచిది కాదు. మూడు రంగులతో ఉండే జెండా మానసికంగా చాలా తీవ్రమైన చెడు ప్రభావం చూపుతుంది. దేశానికి ప్రమాదకరమైనది'' అని భారత్‌కు స్వాతంత్ర్యం రావడానికి ఒకరోజు ముందు 1947 ఆగస్టు 14న తన పత్రిక ఆర్గనైజర్‌లో ఆర్ఎస్ఎస్ రాసిన వ్యాఖ్యలను చాలామంది విమర్శిస్తుంటారు. ఆర్ఎస్ఎస్ భారత రాజ్యాంగాన్ని తిరస్కరించిందని ప్రముఖ లాయర్, రాజకీయ వ్యాఖ్యాత ఏజీ నురానీ 'ది ఆర్ఎస్ఎస్: దేశానికి ప్రమాదం' అనే తన పుస్తకంలో రాశారు. ఏజీ నురానీ బాంబే హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో పనిచేశారు."రాజ్యాంగాన్ని హిందూ వ్యతిరేకమైనదిగా పేర్కొంటూ, దేశంలో తాము ఎలాంటి రాజకీయం కోరుకుంటున్నామో తెలియజేస్తూ 1993 జనవరి 1న సంఘ్ శ్వేతపత్రం ప్రచురించింది. భారత్ సమగ్రతను, సోదరభావాన్ని, మతపరమైన సౌభ్రాతృత్వాన్ని దెబ్బతీసింది ఎవరు? ఆకలి చావులకు, నిరుద్యోగితకు, అవినీతికి, మతపరమైన అసహనానికి కారణం ఎవరు? దీనికి సమాధానం 'భారత ప్రస్తుత రాజ్యాంగం' అనే శ్వేతపత్రంలో ఉంది" అని నురానీ రాశారు. 1992 డిసెంబరు 6న బాబ్రీ మసీదు విధ్వంసం జరిగిన కొన్ని రోజుల తర్వాత ఈ శ్వేతపత్రం ప్రచురితమైంది."ప్రస్తుత రాజ్యాంగం దేశ సంస్కృతి, స్వభావం, పరిస్థితులు మొదలైన వాటికి విరుద్ధంగా ఉంది. దీనిపై ఇతర దేశాల ప్రభావం ఎక్కువగా ఉంది. ప్రస్తుత రాజ్యాంగాన్ని రద్దు చేసిన తర్వాతే మన ఆర్థిక విధానం, న్యాయ, పరిపాలనా నిర్మాణం, ఇతర జాతీయ సంస్థల గురించి మనం కొత్తగా ఆలోచించాల్సి ఉంటుంది" అని శ్వేతపత్రం పీఠికలో స్వామి హిరానంద్ రాసినట్టు నురానీ చెప్పారు. రాజ్యాంగంలో మార్పులు చేయాల్సిన అవసరం ఉందని, భవిష్యత్తులో ఈ దేశం నీతి, ప్రతిభకు అనుగుణంగా రాజ్యాంగాన్ని స్వీకరించాలని 1993 జనవరిలో అప్పటి ఆర్ఎస్ఎస్ చీఫ్ రాజేంద్ర సింగ్ రాశారని తన పుస్తకంలో నురానీ పేర్కొన్నారు. 1993 జనవరి 24న అప్పటి బీజేపీ అధ్యక్షుడు మురళీ మనోహర్ జోషి కూడా రాజ్యాంగాన్ని కొత్తగా పరిశీలించాలనే డిమాండ్‌ను ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురంలో పునరుద్ఘాటించారు. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు, కొంతమంది బీజేపీ నేతలు 'అబ్‌కి బార్ 400 పార్' (ఈసారి మేము 400 దాటతాం)అన్న నినాదం నిజమైతే...అది రాజ్యాంగాన్ని మారుస్తుందని ప్రకటనలు చేయడం ప్రారంభించారు. అలా చేయాలనే ఉద్దేశం లేదని బీజేపీ చాలాసార్లు స్పష్టం చేసినప్పటికీ, రాజ్యాంగంలో భారీగా ప్రాథమిక మార్పులు చేయడానికి పార్టీ ప్రయత్నించిన ఉదాహరణలు ఉన్నాయిఅటల్ బిహారీ వాజ్‌పేయి ప్రధానిగా ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడినప్పుడు, వారు చేసిన మొదటి పని రాజ్యాంగాన్ని సమీక్షించడానికి ఒక కమిటీని ఏర్పాటు చేయడం. చాలా గందరగోళం చెలరేగిన తర్వాత వారు కమిటీ ఏర్పాటుకు గల కారణాన్ని మార్చారు. రాజ్యాంగాన్ని పూర్తిగా సమీక్షించడానికి బదులుగా, ఇప్పటివరకు రాజ్యాంగం ఎలా పనిచేసిందో కమిటీ పరిశీలిస్తుందని చెప్పారు" అని నీలాంజన్ ముఖోపాధ్యాయ్ తెలిపారు. వాజ్‌పేయి ప్రభుత్వంలో రాజ్యాంగాన్ని సమీక్షించడానికి ఒక కమిటీని ఏర్పాటు చేశారని, ప్రస్తుత రాజ్యాంగం స్థానంలో కొత్త రాజ్యాంగం ఉండాలని ఆర్ఎస్ఎస్, బీజేపీ భావించాయని ముఖోపాధ్యాయ్ తెలిపారు. నరేంద్ర మోదీ మాత్రం 2014లో ప్రధాని అయిన వెంటనే రాజ్యాంగం భారతదేశంలోని ఏకైక పవిత్ర గ్రంథం అని, పార్లమెంటును ప్రజాస్వామ్య దేవాలయం అని పిలవడం ప్రారంభించారు"ఈ రాజ్యాంగాన్ని మన ప్రజలు తయారుచేశారు. రాజ్యాంగం మన దేశ ఏకాభిప్రాయం. కాబట్టి రాజ్యాంగాన్ని క్రమశిక్షణగా అనుసరించడం ప్రతి ఒక్కరి కర్తవ్యం. ఆర్ఎస్ఎస్ ఇప్పటికే దీన్ని విశ్వసిస్తోంది. స్వతంత్ర భారతదేశం అన్ని చిహ్నాలను, రాజ్యాంగ స్ఫూర్తిని మేము పూర్తిగా గౌరవిస్తూనే ఉన్నాం" అని ఆర్ఎస్ఎస్ అధ్యక్షుడు మోహన్ భగవత్ 2018లో దిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో మాట్లాడుతూ అన్నారు. బద్రీ నారాయణ్ ఒక సామాజిక చరిత్రకారుడు, సాంస్కృతిక శాస్త్రవేత్త. ఆయన ప్రస్తుతం అలహాబాద్‌లోని గోవింద్ వల్లభ్ పంత్ సోషల్ సైన్స్ ఇన్‌స్టిట్యూట్‌లో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు."రాజ్యాంగాన్ని పూర్తిగా గౌరవిస్తున్నామని, రాజ్యాంగంతో ఉన్నామని, రాజ్యాంగ విలువలను విశ్వసిస్తున్నామని కొన్నేళ్లగా ఆర్ఎస్ఎస్ స్పష్టం చేస్తోంది. వివాదాలు సృష్టించాలనుకునేవారు ఏ విషయాన్నయినా లేవనెత్తవచ్చు. అన్నింటిలో రాజకీయాలు చూడొచ్చు. మోహన్ భగవత్ లేదా ఆయన కంటే ముందు బాలాసాహెబ్ డియోరాస్ చేసిన ఆర్ఎస్ఎస్ ప్రకటనలను మీరు గమనిస్తే, ఆర్ఎస్ఎస్ ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని విశ్వసిస్తోందని స్పష్టంగా తెలుస్తుంది" అని నారాయణ్ అన్నారు. ఆర్ఎస్ఎస్‌కు రాజ్యాంగంతో లోతైన అనుబంధం ఉందని, రాజ్యాంగానికి సంబంధించి గత రెండు దశాబ్దాలుగా ఆర్ఎస్ఎస్ వైఖరి రాజ్యాంగానికి అనుకూలంగా ఉందని, అందులో ఎలాంటి వైరుధ్యం లేదని ప్రొఫెసర్ బద్రీ నారాయణ్ చెప్పారు. భారత పార్లమెంటు రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళు అయిన సందర్భంగా డిసెంబర్ 2024లో జరిగిన వేడుకలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ రాజ్యాంగం, మనుస్మృతి అంశంపై హిందుత్వ సిద్ధాంతకర్త వి. డి సావర్కర్ రచనలను ఉదహరించడం ద్వారా బీజేపీని లక్ష్యంగా చేసుకున్నారు.

# వెంకటగిరిలో జాబ్ మేళాలో 162 మంది ఎంపిక

వెంకటగిరి,నవంబరు 25(శ్రీచక్ర):ప్రతి నియోజకవర్గంలోని యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారని,అందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ,ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్,సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో జాబ్ వేళా నిర్వహించారు.మంగళవారం వెంకటగిరి నియెజకవర్గం లోని విశ్వదయ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల నందు ఏర్పాటు చేసిన జాబ్ మేళా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష జాబ్ మేళా ని ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి సూచనల మేరకు ఆంధ్రప్రదేశ్లో 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సదుద్దేశంతో వెంకటగిరి నియోజకవర్గంలో ప్రతి మూడు నెలలకు ఒకసారి జాబ్ వేళా నిర్వహించ బడుతుందని తెలియజేశారు.అలాగే జాబ్ మేళాను ఉద్దేశించి మాట్లాడుతూ యువతి యువకులు ఈ జాబ్ మేళాలో వివిధ కంపెనీలకు ఇంటర్వ్యూకు హాజరై ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకొని మీ కుటుంబానికి అదే విధంగా వెంకటగిరి నియోజకవర్గానికి మంచి పేరు తీసుకొని రావాలని ఎమ్మెల్యే తెలియజేశారు.వెంకటగిరి నియోజకవర్గం లో ఉన్న యువతకు ఉపాధి అవకాశాలకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి మూడు నెలలకు ఒకసారి




ఇలాంటి జాబ్ మేళాలు నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.అలాగే చిన్న ఉద్యోగం,పెద్ద ఉద్యోగం అని చూడకుండా ప్రతి ఒక్కరు అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఈ మల్టీ నేషనల్ కంపెనీస్లో ఏదైతే అర్హతకు తగ్గ ఉద్యోగం వచ్చిందో దాని ద్వారా కంపెనీలో జాయిన్ అయి క్రమశిక్షణతో ఆత్మవిశ్వాసంతో రాణించి కుటుంబానికి ఆసరాగా ఉంటూ,కుటుంబంతో పాటు వెంకటగిరి నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.అదేవిధంగా జాబ్ మేళాలో సెలెక్ట్ అయిన వారికి ఆఫర్ లెటర్స్ ఎమ్మెల్యే చేతులు మీదుగా ఇప్పించడం జరిగినది. అలాగే సెలెక్ట్ అయిన వారందరినీ అభినందించడం జరిగినది.డా ఎం.విజయ శేఖరం ప్రిన్సిపాల్,విశ్వోదయ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల వెంకటగిరి,మాట్లాడుతూ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ఈ జాబ్ మేళా ముఖ్య ఉద్దేశమని తెలిపారు.వెంకటగిరి నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యులు వారి సహకారంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ వారి ఆద్వర్యంలో వివిధ కంపెనీల వారితో ఈ జాబ్ వేళా నిర్వహించడం జరుగుతోందని అన్నారు.ఆర్.లోకనాథం, డిఎస్డివో,మాట్లాడుతూ..జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగం కల్పించే దిశగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం సాయంత్రం ఐదు గంటల వరకు జరుగుతుందని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ జాబ్ మేళాకి 297 మంది హాజరవుగా,162 మంది వివిధ కంపెనీలకు సెలెక్ట్ అవడం జరిగినది, అలాగే 21 మంది షార్ట్ లిస్ట్ అవడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఆర్. లోకనాథం,జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి,డా ఎం.విజయ శేఖరం ప్రిన్సిపాల్,విశ్వోదయ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల,డా వై మాల్యాద్రి,టిపిఓ,విశ్వదయ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల,ఏ పీ ఎస్ ఎస్ డి సి, సిబ్బంది,స్థానిక ప్రజా ప్రతినిధులు,నాయకులు మరియు మొదలగువారు పాల్గొనడం జరిగినది.

# కాల్వబుగ్గ పుణ్యక్షేత్రంలో ఆర్టీసీ బస్సులు తప్పనిసరిగా ఆగేలా చర్యలు

## ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి విశ్వ హిందూ పరిషత్ బజరంగ్ దళ్ వినతి



కర్నూలు, నవంబర్ 25 (శ్రీచక్ర): విశ్వ హిందూ పరిషత్ ? బజరంగ్ దళ్ ప్రతినిధులు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరిని మర్యాదపూర్వకంగా కలిసి కాల్వబుగ్గ పుణ్యక్షేత్రం వద్ద భక్తుల రవాణా సమస్యపై వినతిపత్రం అందజేశారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో అత్యంత పవిత్రమైన కాల్వబుగ్గ క్షేత్రం వద్ద ప్రతిరోజు వేలాది మంది భక్తులు దర్శనం కోసం వస్తున్నారు. అయితే ప్రస్తుతం ఆర్టీసీ బస్సులు చాలా తక్కువ సంఖ్యలో మాత్రమే ఆగడం వల్ల భక్తులు, ముఖ్యంగా మహిళలు?వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నంద్యాల పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి నంద్యాల జిల్లా ఆర్టీసీ మరియు కర్నూలు జిల్లా ఆర్టీసీ ఆర్ఎం అధికారులకు నేరుగా ఫోన్ చేసి కాల్వబుగ్గ పుణ్యక్షేత్రానికి భక్తుల రాకపోకలు సౌకర్యంగా ఉండేలా అన్ని బస్సులు తప్పనిసరిగా ఆగేలా వెంటనే చర్యలు తీసుకోండి అని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.ఆర్టీసీ అధికారులు వెంటనే సానుకూలంగా స్పందించి, అన్ని విధానపరమైన చర్యలు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఎంపీ మరో ముఖ్య హామీ ? ఎంపీ నిధులతో బస్టాండ్ నిర్మాణం ఎంపీ భక్తుల సమస్యను అత్యంత ప్రాధాన్యంతో పరిగణించి, కాల్వబుగ్గ పుణ్యక్షేత్రం వద్ద స్థిరమైన బస్టాండ్ నిర్మాణానికి తమ ఎంపీ నిధుల నుంచి నిధులు కేటాయిస్తామనిస్పష్టంగా ప్రకటించారు. ఈ నిర్ణయం భక్తులకు శాశ్వతంగా పెద్ద సౌకర్యాన్ని అందించనుంది.వినతిపత్రం సమర్పణలో పాల్గొన్న నాయకులుటి. ప్రతాపరెడ్డి× ? విశ్వహిందూ పరిషత్ విశేష సంపర్క రాష్ట్ర ప్రముక్, గోవిందరాజులు? విశ్వహిందూ పరిషత్ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు, రవీంద్ర గౌడ్ విశ్వహిందూ పరిషత్ నాయకులు, సంగు రాంబాబు విశ్వహిందూ పరిషత్ నాయకులు, శివపురం నాగరాజు ? విశ్వహిందూ పరిషత్ నాయకులుబజరంగ్ దళ్ నాయకులు తెలుగు భగీరథ, శివ సాయినాథ్, గుజరాతి సురేష్, హరికృష్ణ, వడ్డే రాము, యశ్వంత్, తిమ్మారెడ్డి, ధరణి, శేఖర్, అభి. అలాగే విశ్వహిందూ పరిషత్ ? బజరంగ్ దళ్ కు చెందిన పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు. ఎంపీ గారి తక్షణ స్పందన, ఆదేశాలు, మరియు ఎంపీ నిధులతో బస్టాండ్ నిర్మాణ హామీతో ఈ ప్రజా సమస్య శీఘ్రంగా పరిష్కరించబడుతుందని మా విశ్వాసం.

# పెద్దకడుబూరులోని ఆయిల్ పామ్ తోటను సందర్శించిన ఇండోనేషియా శాస్త్రవేత్తలు,

పెద్దకడుబూరు, నవంబర్, 25 (శ్రీ చక్ర):-పెద్దకడబూరు గ్రామంలోని టిడిపి రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డికి చెందిన ఆయిల్ పామ్ తోటను సిఐఆర్ఏడి కంపెనీ నుండి ఇండోనేషియా శాస్త్రవేత్త శ్రీ విజయన్, లివింగ్ ఫుడ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నుండి ఆదిత్య ఆయిల్ పామ్ తోటను సందర్శిం చి రైతులకు అవగాహన కల్పించారు. ఇండోనేషియా నుండి వచ్చిన శాస్త్రవేత్తలు రైతులకు పామాయిల్ తోటల సాగు పైన సూచనలు, సలహాలను ఇవ్వడం జరిగింది. అతి తక్కువ పెట్టుబడి తో అధిక దిగుబడిని ఇచ్చే పంట ఆయిల్ పామ్ పంట మరియు ఉద్యాన శాఖ నుంచి 100% సబ్సిడీతో మొక్కలు ఇవ్వడంతో పాటు, నాలుగు సంవత్సరాల పాటు మెయింటెనెన్స్ ఖర్చుకై తోడ్పాటు అందిస్తామని పేర్కొన్నారు. ఈ ఆయిల్ పామ్ పంట సాగును చేపట్టదలచిన రైతులు మీ దగ్గరలోని రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దకడబూరు మండల టిడిపి నాయకుడు రమకాంత్ రెడ్డి, మండల ఉద్యాన శాఖ అధికారి అపర్ణ, వ్యవసాయ శాఖ అధికారి సుచరిత, లివింగ్ ఫుడ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ సుమంత్ పాల్, ఫీల్డ్ ఆఫీసర్ నాగరాజు, బడేప గా దిలింగ, రైతుల పాల్గొనడం జర గింది.



# కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి,

## భూమి,భుక్తి, విముక్తి పోరులో అమరులైన వారి వర్ధంతి సభలో వక్తల ఉద్ఘాటన,





ఎమ్మిగనూరు, నవంబర్, 25 (శ్రీ చక్ర ):- కేంద్రంలోని మోదీ ప్రభుత్వం, రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ,కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలపై సమస్త ప్రజానీకం ఉద్యమించాలని సిపిఐ (ఎంఎల్ )న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు యు.గనిరాజు పిలుపునిచ్చారు.నవంబర్ 24 సోమవారం సాయంత్రం సమయాన భూమి, భుక్తి ,విముక్తి పోరులో ప్రాణాలర్పించిన అమరవీరుల వర్ధంతి సభను పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు మండలం కలుగొట్ల గ్రామంలో నిర్వహించారు.ఈ సభకు సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న అధ్యక్షత వహించారు.ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన గనిరాజు మాట్లాడుతూ తెలంగాణ, నక్సల్ బరి, శ్రీకాకుళ, గోదావరిలోయ ప్రతిఘటనా పోరాటాలలో వేలమంది తమ జీవితాలను తృణప్రాయంగా అర్పించారని అన్నారు. భారత విప్లవోద్యమంలో కామ్రేడ్స్ నీలం రామచంద్రయ్య,చండ్ర పుల్లారెడ్డి, చారు మజుందార్, దేవులపల్లి వెంకటేశ్వరరావు, తరిమెల నాగిరెడ్డి, అలాగే కర్నూలు జిల్లా పార్టీ నాయకులు కామ్రేడ్ తిక్కన్న,గోకారి, ఉరుకుందప్ప,రామన్నగౌడ్ వంటి మహనీయులు అమరులయ్యారని వారి ఆశయాల సాధనకై మనమంతా సమసమాజస్థాపనకైఉద్యమించాలనిఅన్నారు.కేంద్రంలోని మోదీ ప్రభుత్వం సామ్రాజ్యవాద బడా కార్పొరేట్ కంపెనీలకు అనుకూలమైన విధానాలను అమలు చేస్తుందని విమర్శించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి,నాలుగు లేబర్ కోడులుగా తీసుకువచ్చి కట్టు బానిసలుగా కార్మికులను మారుస్తుందని దుయ్యబట్టారు. భారతీయ జిడిపిలో 70 లక్షల కోట్లు విలువ చేసే వ్యవసాయరంగాన్ని ఆధాని,అంబానీ వంటి కార్పొరేట్ శక్తులకు అప్పగించడానికే బూటకపు వ్యవసాయ ప్రణాలికను తీసుకువచ్చిందని,ఇది రైతాంగానికి తీవ్రంగా నష్టం చేస్తుందని ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు.ఆదివాసీ ప్రాంతంలో లక్షలకోట్లు విలువచేసే సహజవనరులను ,ఖనిజ సంపదను కొల్లగొట్టడానికే ఆపరేషన్ కగార్ నుతీసుకువచ్చిమావోయిస్టులను,అమాయక ఆదివాసీలను బూటకపు ఎన్కౌంటర్లతో హత్యచేయడాన్ని తీవ్రంగా ఖండించాలన్నారు.అనంతరం సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె.నాగ రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు కూటమి ప్రభుత్వం మోడీ అడుగుజాడల్లోనే నడుస్తూ కార్పొరేట్ కంపెనీల భజన చేస్తుందని విమర్శించారు.అధికారం చేపట్టిన 18నెలల కాలంలో 16లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని ,ఈ నెల విశాఖలో జరిగిన పెట్టుబడిదారుల భాగస్వామ్య సదస్సులో మరో 13 లక్షలకోట్లు పెట్టుబడులు వచ్చాయని,మరో 16 లక్షల పైగా యువతకు ఉద్యోగాలు రాబోతున్నాయని ,అరచేతిలో వైకుంఠం చూపిస్తుందని అన్నారు.కార్పొరేట్ కంపెనీలకు ఒక ఎకరా 99 పైసలకు లీజుకు ఇచ్చి ,వేల కోట్లు రాయితీలు ఇస్తుందని,ఈజ్ ఆఫ్ డూయింగ్ బిసినెస్ పేరుతో అనుమతులు ఇస్తున్నదని, రైతుల దగ్గర నుండి లాక్కొని వ్యవసాయ భూములను సర్వ నాశనం చేస్తున్నదని అన్నారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను పూర్తిగా అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని ఆరోపించారు.కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అన్నదాతలు పండించిన ఏ పంటకు గిట్టుబాటు ధరలు కల్పించలేని ఈ కూటమి ప్రభుత్వానికి త్వరలోనే రాష్ట్రంలోని ఉన్న రైతులందరూ కలిసి తగిన బుద్ధి చెబుతారని వారు హెచ్చరించారు.ఈ సభకు ముందుగా పార్టీ జెండాను కే.నాగరాజు ఎగరవేశారు. ముందుగా అమరవీరులందరికి రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సభలో పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎండి రఫీ, ఐఎఫ్టియు జిల్లా నాయకులు ఎస్. బాలరాజు కే.చెన్నకేశవులు, పిడిఎస్యు రాష్ట్ర నాయకులు కే సోమశేఖర్ ,సీపీయుఎస్ ఐ పార్టీ జిల్లా నాయకులు పి.రమేష్, ఐ. ఎఫ్.టి.యు జిల్లా నాయకులు ఎస్. బాబు,బి.రామలింగం ,వి.నరసింహులు ,ఎం .మల్లికార్జున్ ,ఎస్ రాజు తదితరులు మాట్లాడారు.



## ప్రైవేటు సంస్థలతో రుణాల మంజూరుకు కృషి

టిడ్కో గృహాలను త్వరితగతిన కేటాయించేందుకు చర్యలు

లబ్దిదారులతో మెప్మా పీడి శ్రీనివాసులు





కర్నూలు, నవంబర్ 25 (శ్రీచక్ర): టిడ్కో గృహాల లబ్దిదారులతో ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలతో రుణాలు మంజూరు చేయించేందుకు కృషి చేస్తున్నామని మెప్మా పీడి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో మెప్మా సిఓలు ,ఆర్పీలతో సమావేశం నిర్వహించారు. మెప్మా పీడి మాట్లాడుతూ.. టిడ్కో ఇళ్ళుల పనులు త్వరితగతిన పూర్తి అవుతున్నాయని, లబ్దిదారులకు గృహాల అప్పగింత వేగవంతం చేసినట్లు పేర్కొన్నారు. టిడ్కో నుండి రుణాలు మంజూరు కానీ లబ్దిదారులకు ఈజీ ఫైనాన్స్, ఐఎఫ్ఎఫ్ఎల్ ద్వారా రుణాలు ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, అందులో భాగంగానే లబ్ధిదారులు, ఫైనాన్స్ సంస్థల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి వడ్డీ ఇన్స్యూరెన్స్ తదితర అంశాలను వెల్లడించారు. యస్ హెచ్జి సభ్యులు టిడ్కో గృహాల కోసం బుధవారం నుంచి సమావేశం జరుగుతుందని, లబ్దిదారులు హాజరై తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో టిడ్కో అధికారి డాక్టర్ పెంచలయ్య, సిఎంఎం భాస్కర్ రెడ్డి, అనీబ, డిసిఓ తదితరులు పాల్గొన్నారు.

## డోన్ నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలి


## మంత్రి లోకేశ్ ను కలసిన ఎమ్మెల్యే కోట్ల




అమరావతి, నవంబర్ 25 (శ్రీచక్ర): మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలోమంగళవారం విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ని డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మర్యాదపూర్వ కంగా కలిసి డోన్ నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించినపలుకీలక అంశాలపై చర్చించారు. ఈ సంద ర్భంగా ప్యాలి పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుగురించి,ఆకళాశాలద్వారాస్థానికవిద్యార్థులకు లభించే ప్రయోజనాలు,విద్యా సౌకర్యాల విస్తరణపై వివరాలు మంత్రి గారికి తెలియజేశారు. అదే విధంగా డోన్ పట్టణానికి రింగ్ రోడ్డు నిర్మాణం అత్యవసరత,ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, భవిష్యత్ పట్టణాభివృద్ధికి గురించి కూడా ప్రత్యేకంగా చర్చించారు. ఎమ్మెల్యే ప్రస్తావించిన అంశాల న్నింటినీ మంత్రి నారా లోకేష్ శ్రద్ధగా విని, ప్రభుత్వ స్థాయిలో వీటి పై త్వరితగతిన చర్యలు తీసుకునేందుకు పూర్తి సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.

## కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులపై

## రైతులకు అవగాహన కార్యక్రమం,



ఎమ్మిగనూరు, నవంబర్, 25 (శ్రీ చక్ర): రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు "రైతన్నా – మీకోసం" అనే కార్యక్రమంలో భాగంగా ఎమ్మిగనూరు మండల పరిధిలోని గార్లదిన్నె గ్రామంలో ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ గ్రామంలో గడప గడపకు వెళ్లి ప్రభుత్వ కార్యక్రమాలపై రైతులకు అవగాహన కల్పించారు. కూటమి ప్రభుత్వం పనితీరు పట్ల రైతుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుండి వచ్చిన అర్జీలను, సమస్యలను వెంటనే పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, అధికారులు, రైతులు, మహి ళలు, కూటమి పార్టీల నాయకు లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండండి

## వినూత్నంగా అవగాహన కల్పిస్తున్న కర్నూలు పోలీసులు





కర్నూలు, నవంబర్ 25 (శ్రీచక్ర): కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కర్నూలు పోలీసులు ప్రజలకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించడానికి వినూత్నంగా పలు కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ సంధర్బంగా మంగళవారం కర్నూలు నాల్గవ పట్టణ పిఎస్ పరిధిలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా కర్నూలు నాలుగవ పట్టణ సిఐ విక్రమసింహ్ వినూత్నంగా ఆటో లో మైకు పెట్టించి , ఆటో కు ఫ్లెక్సీలను ఏర్పాటు చేయించి సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. సైబర్ నేరాల వల్ల మోసపోయిన వారిలో ఎక్కువగా యువత ఉంటున్నారని, ఖచ్చితంగా యువత సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసు అధికారులు తెలియజేస్తున్నారు. బ్యాంకు ఖాతా, ఏటీఎం పిన్ నెంబర్లు, ఓటిపి వివరాలు తెలియని వ్యక్తులకు చెప్పకూడదన్నారు. వాట్సప్, ఫేస్బుక్, టెలిగ్రామ్, ఇన్స్టాగ్రామ్, వంటి సోషల్ మీడియా లలో ఆన్లైన్ పార్ట్ టైం ఉద్యోగాలు ఇప్పిస్తామని, ఓటిపి ఫ్రాడ్స్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, ఫేక్ లోన్ యాప్స్ , డిజిటల్ అరెస్ట్ పలు రకాలుగా సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసాలు చేస్తున్నారన్నారు. ఈ విధంగా ఎవరైనా సైబర్ నేరానికి పాల్పడుతున్నట్లు తెలిసినా, సైబర్ నేరం జరిగినా వెంటనే సైబర్ పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే సైబర్ క్రైమ్ 1930 హెల్ప్ లైన్ నంబర్కు ఫిర్యాదు చేయాలన్నారు. అదేవిధంగాలిలిలి.ఇఎవతీఇతీతిఎవ.ఐనీల.తిని లో ఫిర్యాదు చేయాలని, ఈ తరహా మోసాల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసు అధికారులు సూచిస్తున్నారు. సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, సైబర్ నేరాల బారిన పడకుండా ఉండాలని కర్నూలు పోలీసులు తెలియజేస్తున్నారు.

# గుండ్రేవుల ప్రాజెక్టు సాధించేంత వరకు పోరాడుతాం

## జిల్లా సస్యశ్యామలం చేసేందుకు ప్రతి ఒక్కరూ కదిలిరావాలి

## కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షులు :ఎం.శ్రీహర్ష







కర్నూలు, నవంబర్ 25 (శ్రీచక్ర): జిల్లా ప్రగతికి గుండ్రేవుల ప్రాజెక్టు ద్వారానే బలమైన పునాది పడుతుందని, గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మించేంత వరకు పోరాడుతామని కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.శ్రీహర్ష అన్నారు. నగరంలోని ధర్నా చౌక్ వద్ద జల సమర దీక్ష చేపట్టిన ఆయనకు రెండో రోజు రైతు సంఘం నాయకులు రామకృష్ణారెడ్డి, పులకుర్తి భాస్కర్ రెడ్డి, సుంకన్న, సిపిఎం పార్టీ నాయకులు రామకృష్ణ, ఏపీ సర్పంచ్ సంఘం ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి, కర్నూలు మేధావుల ఫోరం కన్వీనర్ మన్సూర్ రహేమాన్, డిప్యూటీ మేఊ సిద్ధారెడ్డి రేణుక, కార్పొరేటర్ విక్రమసింహ రెడ్డి, టీచర్స్ యూనియన్ నాయకులు రత్నం, భజరంగదళ్ ప్రతాపరెడ్డి, సిపిఎం, జర్నలిస్టు సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా శ్రీహర్ష మాట్లాడుతూ.. కర్నూలు నగరంతో పాటు పరిసర గ్రామాల్లో 10 లక్షల మంది ప్రజలకు, 2 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మించడం ద్వారా జిల్లా అన్ని రంగాల్లో వృద్ధి సాధించేందుకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం పార్టీలకతీతంగా నాయకులు, ప్రజాసంఘాలు, రైతులు, యువత విద్యార్థులందరూ కలిసి వస్తేనే ప్రభుత్వాలు దిగి వస్తాయన్నారు. కార్యక్రమంలో కేపియస్ నాయకులు హరినాథ్, శ్రీనివాసులు, నౌషధ్, రామాంజనేయులు, ప్రేమ్, భార్గవ్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# రామ తారకమంత్రం భక్తిముక్తిసాధకం





ఆస్పరి, నవంబర్ 25 (శ్రీచక్ర): మనందరిలో రమించే దివ్యచైతన్యమే శ్రీరామచంద్రుడని, రామనామ స్మరణ సకల మానవులకు ఇహపరసాధకమని, భక్తి, ముక్తి సాధకమని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్య నిర్వాహకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి అన్నారు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆస్పరి మండలం, కారుమంచి గ్రామంలోని శ్రీజ్యోతి మూర్తి సిద్ధాశ్రమం నందు తిరుమల తిరుపతి దేవస్థానములు ఏర్పాటు చేసిన ధార్మిక కార్యక్రమాలను వారు ప్రారంభించారు. తదనంతరం ప్రసిద్ద నాటకరంగ కళకారులు పాయసం పెద్దరంగారెడ్డి శ్రీమద్రామాయణంలోని ఆదర్శ గుణాలగురించి ప్రవచించారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానములు ధర్మ ప్రచార మండల సభ్యులు న్యాయకంటి భీమిరెడ్డి, సోమేశ్వరరెడ్డి,కాపు రవిప్రకాశ్ రెడ్డి,శివయ్య, జె. సత్యనారాయణరెడ్డి, కె. ఈరన్న, యం. తిమ్మప్ప, జయకృష్ణ, రంగస్వామి, సుధాకర్, సిద్ధప్ప బీరప్ప, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాది రైతు ప్రభుత్వం

రైతు పక్షపతిగా సీఎం నారా చంద్రబాబు పనిచేస్తున్నారు

రైతుల మేలుకోసమే రైతన్నా.. మీ కోసం

నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



నందికొట్కూరు, నవంబర్ 25 (శ్రీచక్ర): మాది మంచి రైతు ప్రభుత్వం, రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతు పక్షపతిగా పాలన చేస్తున్నారు, రైతల మేలుకోసం రైతన్నా.. మీ కోసం అని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. మంగళవారం నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి ఇంటి ఆవరణలో రైతన్నా.. మీకోసం అవగాహన సధస్సు జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ డ్రోన్ టెక్నాలజీ, మైకనేజేషన్ టెక్నాలజీ, ప్రకృతి వ్యసాయం, ఆధునిక టెక్నాలజీ వినియోగం, ఫుడ్ ప్రాసెసింగ్, పెట్టుబడి సాయం రైతులకు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం మా ఉమ్మడి ప్రభుత్వం అని, ఉమ్మడి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, సీఎం చంద్రబాబు నాయకత్వంలో వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చేందుకు కృషి చేస్తున్నాం అన్నారు. 'రైతన్నా–మీకోసం కార్యక్రమాన్ని ఈ నెల నవంబర్ 24 నుండి 29 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులకు వ్యవసాయం గిట్టుబాటుకావాలనేలక్ష్యంతోఉమ్మడిప్రభుత్వం పంచ సూత్రాల విధానాన్ని అమలు చేస్తోందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్ (ంణతీతివఇష్ట్ర), ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతు, ఈ పంచ సూత్రాల ద్వారా వ్యవసాయ రంగంలోపెనుమార్పులుతీసుకొచ్చి,అన్నదాతలకు అన్నివిధాలా అండగాసీఎంచంద్రబాబు ప్రభుత్వంఉంటుందనిఅన్నారు.ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ డి. సుధాకర్ రెడ్డి, రైల్వే జోనల్వినియోగదారులసలహాకమిటీమెంబర్నాగేశ్వరావు, రైతులు చంద్రుడు,శివ,కరీం,సత్యంరెడ్డి,సురేష్రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పీఎం ఉజ్వల యోజన :జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్



కర్నూలు, నవంబర్ 25 (శ్రీచక్ర): జిల్లాలో అర్హత ఉన్న పేదలు ప్రతి ఒక్కరికీ ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద లబ్ధి చేకూర్చాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ తెలిపారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ప్రధానమంత్రి ఉజ్వల యోజన కమిటీకి సంబంధించిన సమావేశాన్ని జాయింట్ కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి బీపీఎల్ కుటుంబం ఈ పథకం ద్వారా ఉచిత గ్యాస్ కనెక్షన్ పొందే విధంగా చర్యలు వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ సివిల్ సప్లైస్ అధికారులను ఆదేశించారు.. అర్హులైన వారు రేషన్ కార్డు, ఐడెంటి ప్రూఫ్ తీసుకొని సమీప గ్యాస్ ఏజెన్సీ కి వెళ్ళి దరఖాస్తు చేసుకోవాలన్నారు. దీపం కింద ఉచిత గ్యాస్ కనెక్షన్లు మహిళా శక్తీకరణకు, ఆరోగ్యకర కుటుంబాలకు, ఇంటి వంటల్లో శుభ్రత?సురక్షకు ఎంతో ముఖ్యమన్నారు.సిలిండర్ డెలివరీ సమయంలో డెలివరీ బాయ్స్ అదనపు వసూళ్లు చేయకుండా గ్యాస్ ఏజెన్సీ వారు చూసుకోవాలన్నారు.. ప్రతి గ్యాస్ ఏజెన్సీ వారు ధర పట్టికను స్పష్టంగా ప్రదర్శించాలని డెలివరీ బాయ్స్ బిల్లు రసీదు ఇవ్వడం తప్పనిసరి అన్నారు.. వినియోగదారులు ఎలాంటి అవకతవకలు గమనించినా వెంటనే డిస్ట్రిక్ట్ హెల్ప్లైన్ లేదా సివిల్ సప్లైస్ శాఖకు ఫిర్యాదు చేయాలని జాయింట్ కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అలాగే దీపం పథకం, గ్యాస్ సిలిండర్ డెలివరీ పై రాష్ట్ర వ్యాప్తంగా ఐ.వి.ఆర్.ఎస్ కాల్స్ వస్తున్నాయని, ఐ.వి.ఆర్.ఎస్ కాల్స్ లో కర్నూలు జిల్లా సంతృప్తి శాతం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఇంచార్జి సివిల్ సప్లైస్ అధికారి వెంకట రాముడు, గ్యాస్ ఏజెన్సీ లు తదితరులు పాల్గొన్నారు..



## దొండేటి వారి వివాహ మహోత్సవంలో పాల్గొన్న మాజి ఎమ్మెల్యే అన్నా



మార్కాపురం నవంబర్ 25 శ్రీ చక్రమార్కాపురం మండలం కొండేపల్లి గ్రామంనందుదొండేటిరవిచంద్రారెడ్డి,శైలజ గార్ల కుమార్తె వివహ మహోత్సవానికి హాజరుఅయి నూతనవధూవరులు అయినతులసి,అశోక్ రెడ్డి ను ఆశీర్వదించిన గిద్దలూరు మాజిశాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు పాల్గొన్నారు..

## శ్రీ విఘ్నేశ్వర వీరాంజనేయ స్వామివార్ల దేవస్థానం నూతన కమిటీ సమావేశం



మార్కాపురం నవంబర్ 25 శ్రీ చక్రమార్కాపురం తర్లుపాడు రోడ్ నందు 24.11.2025 న జరిగిన నూతన కమిటి సమావేశం రెండవ పర్యాయము ఏర్పడింది. ఈ సమావేశంలో నూతన కమిటీ సభ్యులను ఎన్నుకునారు నూతన కమిటి ఈ క్రింది విధముగా ఎన్నిక కాబడినది. 1శ్రీగోపాలుని హరిహర రావు గౌరవ సలహాదారులు 2శ్రీ తిరుమలశెట్టి వెంకటరావు గారు అద్యక్షులు 3శ్రీ సూరా వెంకట రమణారెడ్డి గారు ప్రదాన కార్యదర్శి 4శ్రీ కోసనాల శ్రీనివాసులు గారు కోశాధికారి 5శ్రీ మావుటూరి రవి గారు ఉపాధ్యక్షులు 6శ్రీ దొడ్డా దుర్గేష్ రెడ్డి ఉపాధ్యక్షులు 7శ్రీ పిన్నిక నాగేశ్వరరావు గారు ఉపాధ్యక్షులు 8శ్రీ తుంబేటి శివన్నారాయణ గారు ఉపాధ్యక్షులు 9శ్రీ చందలూరి శ్రీనివాసులు ఉపాధ్యక్షులు10శ్రీ కొల్లూరి తిరుపతయ్య గారు ఉపాధ్యక్షులు11శ్రీ కొప్పుల శ్రీనివాసులు మార్కెట్) సంయుక్త కార్యదర్శి 12శ్రీ ఇసుకపల్లి కనకయ్య దేవర గ సంయుక్త కార్యదర్శి 13శ్రీ ఉప్పలదిన్నె శ్రీనివాసులు (లారి)సంయుక్త కార్యదర్శి 14శ్రీ తోట వెంకట శ్రీనివాసరావుసంయుక్త కార్యదర్శి 15శ్రీ వెలిదండ సాయి సుబ్బారావు సంయుక్త కార్యదర్శి 16శ్రీ శేఖర్ బాబురు (పోలీస్)సంయుక్త కార్యదర్శి 17శ్రీ కనిగిరి శివ గారు సంయుక్త కార్యదర్శి 18శ్రీ ఏర్వ శ్రీనివాసులురు కార్యవర్గ సభ్యులు 19శ్రీ ముత్తులూరి సత్యనారాయణ శాస్త్రి కార్యవర్గ సభ్యులు 20శ్రీమతి సి.ఉమా మహేశ్వరి కార్యవర్గ సభ్యులు 21శ్రీ జలసూత్రంసుబ్బారావు కార్యవర్గ సభ్యులు 22శ్రీ ఎగ్గడి బాలకృష్ణ కార్యవర్గ సభ్యులు23శ్రీ కార్యవర్గ సభ్యులు గా ఎన్నుకోబడ్డారు

## మార్కాపురం రైల్వే స్టేషన్ సమీపంలో వ్యక్తి ఆత్మహత్య రైల్వే పోలీసుల విచారణ




మార్కాపురం నవంబర్ 25 శ్రీ చక్రప్రమార్కాపురం రైల్వే స్టేషన్ సమీపంలో సోమవారం జరిగిన ఘటనలో ఒక వ్యక్తి రైలు పట్టాలపై పడి మృతి చెందాడు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన రైల్వే పోలీసులు ఇది ఆత్మహత్యగా భావిస్తున్నారు. గుంటూరు నుంచి నంద్యాల వైపు వెళ్తున్న గూడ్స్ రైలు మార్కాపురం వద్దకు చేరుకునే సమయంలో, త్రిపురాంతకం మండలం దూపాడు గ్రామానికి చెందిన కృపాలు అనే వ్యక్తి రైలు దిశగా పరిగెత్తి పట్టాలపై పడ్డట్లు ప్రాథమిక దర్యాప్తులో పోలీసులు గుర్తించారు. మృతుడి ఆత్మహత్యకు గల కారణాలు ఇప్పటికీ స్పష్టంగా తెలియరాలేదు. వ్యక్తిగత సమస్యలా, ఇతర కారణాలా అన్నదానిపై రైల్వే పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. కుటుంబ సభ్యుల నుండి వివరాలు సేకరిస్తూ కేసును మరింతగా పరిశీలిస్తున్నారు.


# పెద్ద యాచవరం నాయుడు పల్లి గ్రామాల్లో రైతన్న మీకోసం కార్యక్రమం



మార్కాపురం నవంబర్ 25 శ్రీ చక్రమార్కాపురం మండలంలో రైతన్న మీకోసం× బోడపాడు , పెద్ద యాచవరం, నాయుడుపల్లి, లో మండల వ్యవసాయ అధికారిని కే బుజ్జి బాయి ఆధ్వర్యంలో ఈ రైతన్నమీకోసం.కార్యక్రమంనిర్వహించడంజరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఏడిఏ బాలాజీ నాయక్ హార్టికల్చర్ఆఫీసర్ రమేష్, మార్కాపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలపాటి వెంకట రెడ్డి గారు పాల్గొన్నారు. ముందుగా ఇడియట్ బాలాజీ నాయక్ గారు మాట్లాడుతూ రానున్న 5 సంవత్సరాల్లో రైతును రాజును చేసేందుకు, ఈ 5 విధానాలతో కార్యాచరణ అమలు చేస్తున్నాం. 1నీటిభద్రత: రాష్ట్రంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించే దిశగా అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేస్తున్నాం. సమర్థ నీటి నిర్వహణతో అన్ని ప్రాజెక్టులు నింపుతాం. డిమాండ్ ఆధారిత పంటలు: సమాజంలో నేడు మారుతున్న ఆహార అలవాట్లకు అనుగుణంగా అన్నదాతలు సాగు పద్ధతులు మార్చుకోవాలి. పంటల మార్పిడి పాటించాలి. రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు వంటి వాటికి మళ్ళీ డిమాండ్ వచ్చింది. చిరు ధాన్యాల సాగు మరింత పెరగాలి. ప్రకృతిలో వచ్చే వాతావరణ మార్పులను తట్టుకునే పరిష్కార మార్గంగా ప్రకృతి వ్యవసాయం పెద్దఎత్తున అవలంబించాలి. 3. అగ్రిటెక్: సాగుకు టెక్నాలజీ తోడైతే ఇక మన రైతులకు తిరుగుండదు. అందుకే అగ్రి టెక్ ను ప్రోత్సహిస్తున్నాం. రాష్ట్రంలో ప్రతీ రైతుకు ఏపి ఫార్మర్ రిజిస్ట్రే పథకంలో 'యూనిక్ ఐడి'ల నమోదుతో ప్రభుత్వ పథకాలు వర్తింపజేస్తున్నాం. డ్రిప్, స్ప్రింక్లర్ ల సేద్యాన్ని విస్తరించి, నీటి వినియోగ సామర్థ్యాన్ని 40–50% వరకు పెంచి రైతు ఉత్పాదకతను పెంచడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఎస్సీ, ఎస్టీ రైతులకు బిందు సేద్యం పై గత ప్రభుత్వం రద్దు చేసిన 100 శాతం సబ్సిడీనిఈప్రభుత్వంపునరుద్ధరించింది. అలాగే ప్రకాశం,రాయలసీమ జిల్లాల మధ్యతరగతి (10 ఎకరాల లోపు) రైతులకు గత ప్రభుత్వం సబ్సిడీని తగ్గించగా దాన్ని ఈ ప్రభుత్వం 90 శాతానికి పెంచింది. యంత్రాలు, టెక్నాలజీ వాడుకతో వ్యవసాయంలో పెట్టుబడి తగ్గుతుంది. అందుకే వ్యక్తిగతంగా రైతులకు యంత్రాలు సరఫరా. చేస్తోంది, కిసాన్ డ్రోన్ సేవలు అందిస్తోంది. పంటల విస్తీర్ణం తెలుసుకోడానికి, పంటల ఆరోగ్య స్థితి అంచనా వెయ్యడానికి శాటిలైట్ టెక్నాలజీ వాడుతున్నాం. హార్టికల్చర్ ఆఫీసర్ రమేష్ గారు మాట్లాడుతూ ఫుడ్ ప్రాసెసింగ్: రైతులపంటలకువిలువ పెరగాలంటే ఫుడ్ ప్రాసెసింగ్ జరగాలి. దీని కోసం రూ. 13 వేల కోట్లపెట్టుబడులతో38 ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు సీఐఐ సదస్సులోఎంఓయూలుకుదుర్చుకున్నాం. ఎంటర్ ప్రెన్యూర్ లా... అగ్రి ప్రెన్యూర్ రావాలి. ఫుడ్ ప్రాసెసింగ్ రంగం దానికి నాంది పలుకుతుంది. . సీసీలు .. అంటే కాఫీ, కోకో, కోకోనట్ వంటి పంటలకు ప్రాధాన్యం ఇస్తున్నాం. మన దగ్గర పండే ఈ ఉత్పత్తులకు వాల్యూ ఎడిషన్ తో ప్రపంచ స్థాయి డిమాండ్ వస్తుంది. 175 నియోజక వర్గాల్లో ఎంఎస్ఎంఈలఏర్పాటుతో ఫుడ్ ప్రాసెసింగ్ కు ప్రోత్సాహం ఇస్తున్నాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పండించే టమాటా రకాల్లో అధిక భాగం టేబుల్ రకాలుగా ఉన్నాయి. కనుక వాటి స్థానంలో టేబుల్ పర్పస్తో పాటు ప్రాసెసింగ్కు అనుకూలమైన హైబ్రిడ్ టమాటారకాలనుప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. అగ్రికల్చర్ మార్కెట్ చైర్మన్ మలపాటి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి మద్దతు: రైతులకు పెట్టుబడి సాయంగా అన్నదాత సుఖీభవ – పి. యం. కిసాన్ పథకం కింద రెండు విడతల్లోఒక్కొక్కరికి రూ. 14 వేల వంతున 46 లక్షల 86 వేల 838 మంది రైతు కుటుంబాలకు మొత్తం రూ.6310 కోట్లు ఇచ్చాం. ప్రకృతి వైపరీత్యాల వలన నష్టపోయిన రైతులకు ఉపశమనంగా ప్రధాన పంటలకు సుమారు 8 వేలు (అనగా హెక్టారుకు 17 వేలు నుండి 25వేలు)పెంచిప్రత్యేకనష్టపరిహారాన్ని ప్రకటించాం. పిఎం ఫసల్ బీమా యోజన, వాతావరణ ఆధారిత పంటల బీమా పథకాన్ని అమలు చేస్తున్నాం. మామిడి పంటనూ బీమా పరిధిలోకి తెచ్చాం. లను, ఎం ఎస్ ఎం ఈ లు లు మరియు బిగ్ రిటైలర్ కంపెనీలతో అనుసంధానించి సమర్థవంతమైన మార్కెటింగ్ లింకేజీలను ఏర్పాటు చేస్తాం. మార్కెట్ ధరలు తగ్గిన పరిస్థితులలో,రైతులనుఆదుకోవడానికి మద్దతు ధర మార్కెట్ ఇంటర్ వెన్షన్ పథకాల ద్వారా వరి, కందులు,మినుములు, పెసలు, సినగలు, టమాటా, ఉల్లి, మామిడి, కోకో పంట ఉత్పత్తులను కొనుగోలు చేశాం. పొగాకు రైతులను ఆదుకోవడానికి మొదటిసారిగా పొగాకును కూడా కొనుగోలు చేశాం. 24 నుంచి 48 గంటల్లోనే సొమ్ము చెల్లించాం. ఉల్లి రైతులకు అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం హెక్టారుకు రూ.50 వేల చొప్పున సాయం ప్రకటించింది. మామిడి కిలోకు అదనంగా రూ.4, కోకో కు కిలోకు అదనంగా రూ.50 చొప్పున చెల్లించాం. దీని వల్ల కోకో రై తులకు రూ.11.84 కోట్లు, మామిడి రైతులకు రూ.190 కోట్ల ప్రత్యక్ష లబ్ధి చేకూరింది. ఈ కార్యక్రమంలో భాగంగా వీఆర్వోలు, వెటర్నరీ అసిస్టెంట, గ్రామ వ్యవసాయ నాయకులు, రైతులు పాల్గొనడం జరిగింది.

## సమాజంలో మహిళలపై వేధింపులు నిరోధించటానికి కలసికట్టుగా కృషి చేద్దాం.

### ఉమ్మడి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు






ఏలూరు, నవంబరు 25: శ్రీ చక్ర.జాతీయ న్యాయసేవాధికార సంస్థ న్యూఢిల్లీ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాలు మేరకు మంగళవారం అంతర్జాతీయ మహిళా వేధింపుల వ్యతిరేక దినోత్సవం సంధర్భంగా ఏలూరు మండల పరిషత్తు సమావేశ మందిరం నందు జిల్లాలోని సంబంధిత అధికారులతో అవగాహన సదస్సును నిర్వహించామని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో విద్యాపరంగా ఎంతో అభివృద్ధి చెందినప్పటికీ మహిళలపై వేధింపులు తరచుగా జరుగుతున్నాయని, చైతన్యం పంతంచేస్తూ, నిరోధించటానికి చట్టాలను మరింత కఠినముగా అమలు చేస్తామని అన్నారు. నేటి సమాజంలో మహిళలు ఆన్లైన్ వేధింపులకు గురవుతున్నారని కావున చరవాణిలను ఉపయోగించే టప్పుడు మహిళలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అనుమానుతులు, అపరిచితుల నుండి ఫోను వచ్చినప్పటికీ స్పందించవద్దని సూచించారు. ఎవరిపైన సందేహం ఉన్నను దగ్గరలోని సైబరు పోలీసు స్టేషన్ నందు ఫిర్యాదు చేయాలని సూచించారు. అవసరమైన వారికి జిల్లా న్యాయశాఖ అధికారి సంస్థ ఉచిత న్యాయ సహాయ అందిస్తుందని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 15100 ద్వారా ఉచిత సలహాలు పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ డెవలప్మెంటు మరియు చైల్డ్ వెల్ఫేరు ప్రాజెక్టు డైరెక్టరు ఏ.శారద, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసరు డా.సిహెచ్.చ్. సూర్య చక్రవేణి, ఏలూరు తహశీల్దారు యన్.గాయత్రి దేవి, డిప్యూటీ ఎడ్యుకేషనల్ అధికారి యన్.రవీంద్ర భారతి, ఎక్కువ సంఖ్యలో మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి

కర్నూలు లీగల్, నవంబర్ 25 (శ్రీ చక్ర): మహిళలు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి అన్నారు. కర్నూలు కేవిఆర్ డిగ్రీ కాలేజ్ ఆఫ్ క్లస్టర్ యూనివర్సిటీలో అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి బి.లీలా వెంకట శేషాద్రి హాజరై మాట్లాడుతూ నేటి సమాజంలో స్త్రీలు సామాజిక, ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. గృహ హింసలు, స్త్రీలపై అత్యాచారాలు, లైంగిక వేధింపులు ఎక్కువ అవుతున్నాయని తెలిపారు. ఐక్యరాజ్య సమితి ప్రతి సంవత్సరం నవంబర్ 25న స్త్రీల హక్కుల పరిరక్షణ స్త్రీ హింసా వ్యతిరేక దినోత్సవం జరపాలని తీర్మానించిందని తెలిపారు. మహిళలపై జరుగుతున్న దాడులు హింసపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించి వారు దానిని ఎలా ఎదుర్కోవలో తెలియజేయడమే ఈ సదస్సు యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. లీగల్ సర్వీసెస్ అథారిటీ మహిళలకు ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఎవరికైనా న్యాయపరమైన సమస్యలు వస్తే 15100 టోల్ ఫ్రీ నెంబర్ కాల్ చేస్తే వారికి ఉచిత న్యాయ సహాయాన్ని అందిస్తామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ మెంబెర్ రూఖయ్య బేగం మాట్లడుతూ జాతీయ మహిళా కమిషన్ మహిళల రక్షణ కొరకు ఏర్పాటు చేసిన ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్ 14490 కాల్ చేస్తే సంబంధిత శాఖ సహాయాన్ని అందిస్తారని తెలిపారు. సిఐ విజయలక్ష్మి మాట్టాడుతూ సైబర్ చట్టాలు, క్రిమినల్ చట్టాల గురించి వివరించారు. అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ న్యాయవాది సులోచన ఉచిత న్యాయ సేవలు, న్యాయ సేవ అధికార సంస్థ నుంచి ఎలా పొందాలో వివరించారు. ఈ సదస్సులో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే. వి.వెంకట రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ రంగారెడ్డి, మహిళా సాధికారకత సెల్ అధ్యాపకులు డాక్టర్ పద్మావతి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ కక్యాంపు

### మానవతా సేవా సంస్థ అధ్యక్షులు మండల సుబ్బారెడ్డి



మార్కాపురం నవంబర్ 25 శ్రీ చక్రమార్కాపురం మండలం బోడపాడు గ్రామం లోని రామాలయం వద్ద మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వెడికల్ క్యాంపు నిర్వహించారు అనంతరంపలువురికి మందులు పంపిణీ చేశారు.. ఈ ఉచిత క్యాంపులో వైద్యాన్ని అందించేందుకు శ్రావణి హాస్పిటల్ అధినేత్రి డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ మహిళలకు వైద్యాన్ని అందించగా, సత్యం హాస్పిటల్ డాక్టర్ గోపాల్ రెడ్డి జనరల్ చెకప్ లు నిర్వహించారు. అదేవిధంగా దంత పరీక్షలు నిర్వహించేందుకు సాయి డెంటల్ వైద్యశాల డాక్టర్ గుంటక నాగ సౌమ్య హాజరై దంత పరీక్షలు నిర్వహించారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు గుంటక సుబ్బారెడ్డి, కార్యదర్శి అన్నా రాము ఆధ్వర్యంలో జిల్లా మెడికల్ డైరెక్టర్ కిరణ్, చెన్న కృష్ణాలు ఉచితంగా మందులను అందించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి తడికమల్ల శ్రీనివాసరావు, బోడపాడు సర్పంచి రమణారెడ్డి బొగ్గు సుబ్బారెడ్డి జాయింట్ సెక్రటరీ రామాంజనేయులు, గుంటక వనజాక్షి చెన్నారెడ్డి, జలీల్ భాష ఆరవెట్టి కేశవ నారాయణ లావణ్య వెంకటేష్ భాగ్యలక్ష్మి మల్లేశ్వరి శివప్రసాద్ ఆర్ కె జె భాస్కర్ బి.సా మురళి రేణుక తదితరులు పాల్గొన్నారు..

## వాసవి స్కూల్ నందు జాతీయ వ్యాయము ఉపాధ్యయ దినోత్సవ వేడుకలు



మార్కాపురం నవంబర్ 25 శ్రీ చక్రమార్కాపురం పట్టణంతో, వాసవి విధ్యానికేతన్ నందు. జాతీయ వ్యాయామ ఉపాధ్యయ దినోత్సవ వేడుకలు ఘనంగాం జరిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యులు వారు కె. రంగయ్య ఏవో రంజిత్చారు, వ్యాయామ ఉపాధ్యయులు, మరియు ఉపాధ్యాయులు బి విద్యార్థులు పాల్గోన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రంగయ్య మాట్లాడుడు, ఈ రోజు యొక్క ప్రముఖ త చాలా ముఖ్యమైనది, ఎదుకు అనగా అంటే, అందరు ఆరోగ్యంగా ఉండాలంటే వ్యాయామం తప్పనిసరి, మనసు ప్రశాంతంగా ఉంటే అన్ని పనులు సమకూరుతాయి, అని ఈ రోజు "హ్యారి క్రా బక్" అనేమహనీయుడు, ఈయనే మనం కూడ ప్రసంగిస్తూ, అందరు ఆరోణ్యంగా ఉండాలి అంటా వ్యాయామం చేయరి. అందరు క్రమశిషనతో ఉంచిరి, పాఠశాలకు మంచి పేరు తీసురావాలి అ?రు. ఈ కార్యక్రమం సందర్భంగా సాఠశాల "గి6కాలు" తిలాజర్, మరియు ది. (ప్రధాధాకర ణం ఆధ్యర్యంలో అటు పోటీలు నిర్వహించి, గెరిచిని వాళ్ళకు ప్రధానసాధ్యాలు చేతిమీదుగా చిన్నారులు "స్పల్లి పతాకాలను" అందిచేపారు. అనీతిని ఉష్ట్రయ్యగారు పి ?లకు ఘనంగా సన్మానించి సత్కారం చేస్తారు. ఈ కార్యశమాన్ని జయప్రదం చేసినందుకు రంగయ్యగారు శ్రీలజ్ఞతలు చెప్పారు.

## గూడలి దక్షిణ పాలెం లో "రైతన్న మీకోసం" అన్నదాత సుఖీభవ ఇంటింటి ప్రచారం...,



కోట నవంబర్ 25 (శ్రీ చక్ర )గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆదేశాలు మేరకు కోట మండలం గూడలి దక్షిణ పాలెం నందు అన్నదాత సుఖీభవ కరపత్రాలను డోర్ టు డోర్ ప్రచారం.తెలుగుదేశం పార్టీ నాయకులు యూనిట్ ఇంచార్జి పల్లెమల్లు వెంకట కృష్ణరెడ్డి గారి ఆధ్వర్యంలో ప్రభుత్వము నుండి అందిన అన్నదాత సుఖీభవ రైతులను కలిసి రైతన్న సేవలో ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను వారికి వివరించారు. ప్రతి రైతును భాగస్వామ్యం చేయడమే లక్ష్యంగా రాష్ట్రంలోని ప్రతి గడపకు చేరుకునే కార్యక్రమం ఇది, టిడిపి ప్రభుత్వం రైతులను అందించిన సంక్షేమం ముఖ్యంగా అన్నదాత సుఖీభవ రెండో విడతల ప్రయోజనాలను గురించి వివరించి శ్రీఅభిప్రాయాలను చేసుకోవడం ఈ "డోర్ టు డోర్" ప్రచారం యొక్క ముఖ్య ఉద్దేశం.రైతన్న మీకోసం" కార్యక్రమంలో డోర్ టు డోర్ ప్రతి ఇంటికి వెళ్లి పథకాల వల్ల ఎంతమంది రైతులకు లబ్ధి చేకూరిందో కూడా అడిగి తెలుసుకొని కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని తెలియజేశారు.రైతుల పక్షపాతి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం.రైతులు ఆనందాన్ని వ్యక్తపరుస్తూ సాగు ఖర్చుకు డబ్బులు ఎలా అని ఆలోచిస్తున్నా సమయంలో సరిగ్గా అన్నదాత సుఖీభవ డబ్బులు చేతికందాయని ఇచ్చిన హామీ ప్రకారం చెప్పిన సమయానికి చెప్పినట్టుగా చంద్రబాబు గారు ఆర్థిక సహాయం చేసి రైతులకు అండగా నిలిచారని అన్నదాతలు వారి చేసిన సహాయం ఎప్పటికీ మర్చిపోమని కూటమి ప్రభుత్వానికి శాసనసభ్యులు డాక్టర్ పాశిం.సునీల్ కుమార్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఇంత మంచి చేస్తున్న ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు గారికి కూటమి ప్రభుత్వానికి అందరూ అండగా నిలవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డి గారు, తిరుపతి జిల్లా రైతు విభాగ కార్య నిర్వాహక కార్యదర్శి నెల్లూరు మోహన్ రెడ్డి గారు తెలుగుదేశం పార్టీ నాయకులు కపిరెడ్డి, బూత్ కన్వీనర్ ధనుంజయ, కోట మండలం తెలుగుదేశం పార్టీ యువత అధ్యక్షులు చల్లా సురేష్, తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కృష్ణపట్నం చంద్రశేఖర్,గోపాలయ్య, సుబ్రహ్మణ్యం,పరంధామ రెడ్డి,మొగులగుంట వెంకటేశ్వర్లు, వేణుగోపాల్ రెడ్డి,ఏఎంసీ డైరెక్టర్ సిద్ధప్ప రెడ్డి పోలమ్మ,కోట మండలం తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా కో కన్వీనర్ మీజూరు మధు బాబు,కార్యకర్తలు, రైతులు, సచివాలయం సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## రైతే దేశానికి రారాజు రైతన్న కోసం అండగా కూటమి ప్రభుత్వం

**ప్రకృతి వ్యవసాయం అలవాటు చేసుకోవాలి: డా చప్పిడి**





రామచంద్రపురం, నవంబర్ 25( శ్రీచక్ర)రైతు దేశానికి రారాజు అని కూటమి ప్రభుత్వం రైతులకు ఎపుడు అండగా ఉంటుందనిప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం అలవాటు చేసుకోవాలనిరాష్ట్ర శెట్టి బలిజ వెల్ఫేర్ ఒడెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డా చప్పిడి వెంకటేశ్వర రావు అన్నారు రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా ఈరోజు కరప మండలం కొరి పెల్ల జెడ్. భావారం గ్రామాల్లో వ్యవసాయాధికారి సత్య మరియు సిబ్బంది తో కలిసి ఇంటింటి కి వెళ్లిరైతులకు ప్రభుత్వం చేపట్టిన కారక్రమాలు వివరించటం జరిగింది ఈ సందర్బంగా రైతులు కూటమి ప్రభుత్వ పని తీరు పై హర్షం వ్యక్తం చేశారు.డా చప్పిడి మాట్లాడుతూ ఆవు మూత్రం పేడ,పుల్లటిమజ్జిగ, శనగపిండి మొదలైన వస్తువుల తో ప్రకృతి ఎరువులు వాడ వచ్చని ఇలా చేయటం వలన ఆరోగ్యం బావుంటుంది అని వ్యవసాయ అధికారులను సంప్రదించాలని కోరారు. కార్యక్రమం లో కరప మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు దేవు వెంకన్న మహిళా అధ్యక్షులు కోన వెంకట లక్ష్మి గుబ్బల భాస్కర్ రావు వ్యవసాయ సిబ్బంది సతీష్ అంబేద్కర్ జనసేన టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు

## విజిబుల్ పోలీసింగ్ తో ప్రజల భద్రతకు భరోసా





కర్నూలు, నవంబర్ 25 (శ్రీచక్ర): విజిబుల్ పోలీసింగ్ ను బలోపేతం చేయాలని జిల్లా పోలీసులకు కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశించారు. జిల్లాలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు పోలీసులు 'విజిబుల్ పోలీసింగ్' కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా పోలీసులు ప్రజలకు మరింత చేరువవుతూ, నేరాలను నియంత్రించడం, రహదారి భద్రతపై అవగాహన కల్పించడం వంటి చర్యలు చేపడుతున్నారు. వాహనాల తనిఖీలు అనుమానాస్పద వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ముఖ్యంగా నిషేధిత వస్తువులు, గంజాయి వంటి వాటి అక్రమ రవాణాను అరికట్టేందుకు గట్టి చర్యలు తీసుకుంటున్నారు.సైబర్ నేరాలపై అవగాహన ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా ఉ ండేందుకు అవసరమైన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నారు. తెలియని లింకులను క్లిక్ చేయవద్దని, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ పంచుకోవద్దని సూచిస్తున్నారు. రహదారి భద్రత నిబంధనలు రహదారి భద్రతపై అవగాహన కల్పించడం ద్వారా ప్రమాదాలను నివారించేందుకు కృషి చేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు డ్రైవర్లు సీటు బెల్టు పెట్టుకోవాలని స్పష్టం చేస్తున్నారు. రహదారి భద్రత నియమాల ఉల్లంఘనలపై చర్యలు. మైనర్ డ్రైవింగ్ చేయకూడదని, సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. అలాగే, ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే కూడా చర్యలు తప్పవని స్పష్టం చేస్తున్నారు. ప్రజలు భద్రతకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఎదుర్కొంటే వెంటనే స్థానిక పోలీసులకు గాని , డయల్ 112 కు గాని లేదా డయల్ 100 గాని సమాచారం ఇవ్వాలని సూచిస్తున్నారు.

## తెలుగుదేశం గూటికి వైసీపీ నాయకులు. పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి సుభాష్





రామచంద్రపురం, నవంబర్ 25( శ్రీచక్ర) రామచంద్రపురం నియోజవర్గం కె.గంగవరం మండలం నుండి వైఎస్ఆర్సిపి కి చెందిన పలువురు రామచంద్రపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంత్రి సుభాష్ సమక్షంలో టిడిపిలో చేరారు . వీరిని రాష్ట్ర మంత్రి , నియోజకవర్గం ఎమ్మెల్యే వాశంశెట్టి సుభాష్ సాదరంగా ఆహ్వానించి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు మంగళవారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. అనంతరం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమం పట్ల ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. గత వైసీపీ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో దివాళ తీసింది అని, ఆ నష్టాలను పూరించి రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు నాయుడు గాడిలో పెట్టారని అన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో రాజీ పడకుండా ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. పార్టీలో చేరిన వారంతా క్రమశిక్షణ, ఐకమత్యంతో మిగిలిన నాయకులను కలుపుకొని ముందుకు సాగాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత రాయ్, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండవిల్లి శివ, గరికపాటి సూర్యనారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ మేడిశెట్టి సూర్యనారాయణ, పలువురు కూటమి పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు. వైసీపీ ఇన్చార్జి వైఖరి తోనే రాజీనామా రామచంద్రపురం నియోజవర్గం వైసీపీ ఇన్చార్జి పిల్లి సూర్యప్రకాష్ అవలంబిస్తున్న వైఖరి, ఒంటెద్దు పోకడలను సహించలేక పార్టీకు రాజీనామా చేసి మంత్రి సుభాష్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరినట్లు కె గంగవరం మండల, రామచంద్రపురం నాయకులు వెల్లడించారు. వైసీపీలో కష్టపడి పనిచేసే కార్యకర్తలకు సరైన గుర్తింపు, గౌరవం లేదన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ పనితీరు తమను ఆకట్టుకున్నాయని ఇకనుంచి మంత్రి సుభాష్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కోసం పని చేస్తామని ఈ సందర్భంగా వారు ప్రకటించారు. తెలుగుదేశం పార్టీలో చేరిన వారిలో కుడుపూరు గ్రామ సర్పంచ్ పిల్లి రాంబాబు, గుడిగండ్ల గ్రామ సర్పంచ్ పిల్లి దొరబాబు, తాళ్లపూడి, పేకేరు ఎంపీటీసీ కోట రామకృష్ణ, కూళ్ల ఎంపీటీసీ పిల్లి దుర్గాప్రసాద్, గంగవరం మండలం వైఎస్ఆర్సిపి యువజన సంఘం అధ్యక్షులు జుత్తుక శ్రీనివాస నాగేంద్రప్రసాద్, పేకేరు నుంచి చిట్టూరి శ్రీనివాస్, రామచంద్రపురం 20 వార్డు నాయకుడు సూరంపూడి సుబ్రహ్మణ్యం తదితరులు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

## సంస్థాగత నిర్మాణంతో కాంగ్రెస్ పార్టీ బలోపేతం.ఏఐసిసి పరిశీలకులు అఖిలేష్ శుక్లా







రామచంద్రపురం, నవంబర్ 25( శ్రీచక్ర)ఏఐసిసి నూతన ఆలోచనలకు అనుగుణంగా ప్రజాస్వామ్య బద్ధంగా దేశవ్యాప్తంగా వున్న అన్ని జిల్లాలకు జిల్లాకాంగ్రెస్ పార్టీ అధ్యక్షున్ని ఎంపిక చేసే ప్రక్రియ మొదలు పెట్టినట్లు ఏఐసిసి పరిశీలకులు ఆల్ ఇండియా కిసాన్ కాంగ్రెస్ వైస్ చైర్మన్ అఖిలేష్ శుక్లా తెలిపారు . ఈమేరకు మంగళవారం రామచంద్రపురంలో నియోజకవర్గ ఇంచార్జీ కోట శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుచ్చిరాజు కల్యాణ మండపంవద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో జరిగిన డిసిసి అధ్యక్ష ఎన్నిక ప్రక్రియ కన్నా మరింత ప్రజాస్వామ్యబద్ధంగా ప్రతి కార్యకర్త అభిప్రాయాన్ని లోతుగా తెలుసుకునే ప్రక్రియలో భాగంగా పూర్తిగా ఏఐసీసీ పర్యవేక్షణలో డిసిసి అధ్యక్షులను నియమించాలని పార్టీ అధిష్టానం పిలుపుమేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. అనంతరం ఆయ మాట్లాడుతూ రాజకీయలలో కోనసీమ జిల్లాకు ఒక ప్రత్యేకత వుందని అన్నారు . ఇక్కడికి కార్యకర్తలతో వన్ టు వన్ మాట్లాడి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తగిన సూచనలు, సలహాలను అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కామన ప్రభాకరరావు, పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లిపూడి రాంబాబు, పి సి సి అబ్జర్వేర్ అరిగెల అరుణ కుమారి , చైతన్య రెడ్డి, కొత్తూరి శ్రీనివాస్ , అమలాపురం పార్లమెంట్ ఇంచార్జీ జంగా గౌతం, జిల్లా శెట్టి బలిజ సంఘం అధ్యక్షులు పెంకే విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయం లాభసాటికి పంచసూత్ర ప్రణాళిక ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్





కాజులూరు , నవంబర్ 25( శ్రీచక్ర)వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చేందుకు పంచసూత్ర ప్రణాళిక దోహద పడుతుందని ద్రాక్షారామం వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ పేర్కొన్నారు.ఈమేరకు మంగళవారం కాజులూరు మండలం పెనుమళ్ళ సొసైటీ లో చైర్ పర్సన్ కొల్లు వేంకటేశ్వరరావు అధ్యక్షతన రైతన్న సేవలో మన మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం నిర్వహించారు . కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రిషి విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతన్న మీకోసం కార్యక్రమం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులకు భరోసా ఇవ్వగల పంచ సూత్ర ప్రణాళితో రైతులకు అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు . ఇందులో భాగంగా నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు సాగు, అగ్రిటెక్ , ఫుడ్ ప్రాసెసింగ్ , సాగుకు ప్రభుత్వాల మద్దతు గురించి రైతులకు వివరంగా తెలియచేశారు. రైతన్న మీకోసం వారోత్సవాల అమలుకు ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందని దీని ప్రకారం ప్రాథమిక రంగాన్ని పునర్ వ్యవస్థీకరించడానికి రైతులను వ్యవసాయ సంరక్షకులుగా మార్చడం ద్వారా వారి జీవనోపాధి , ఆర్థిక ప్రమాణాలను పెంచడానికి సీఎం చంద్రబాబు నాయుడు నిర్దేశించిన పంచ సూత్రాలపై క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే సోమవారం నుంచి రైతు సేవా కేంద్రం యూనిట్గా ప్రతి రైతు ఇంటికి ఈపంచ సూత్రాల ఉద్దేశాన్ని తీసుకువెళ్లాలని రైతు సేవా కేంద్రంలోని వివిధ శాఖల సిబ్బందితో ఒక బృందాన్ని ఏర్పాటు చేసి ప్రతి రైతుంసేవ కేంద్రం కింద ప్రతి మూడు ఇళ్లను ఒక క్లస్టర్ గా ఏర్పాటు చేసి , ప్రతి బృందం రోజుకు 30 క్లస్టర్లు కవర్ చేయాలని, రైతు సంక్షేమ చర్యలపై సీఎం లేఖను కరపత్రాలుగా పంపిణీ చేసి రైతులకు ఏపీ ఎయిమ్స్ యాప్ ద్వారా పంచ సూత్రాల గురించి వివరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మార్కెట్ యార్డ్ చైర్మన్, కూటమి పెద్దలు , అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సీఎం కరపత్రాలను రైతు ఇళ్లకు వెళ్లి వారికి అవగాహన కల్పించి అందజేశారు. ఈ కార్యక్రమంలో పెనుమళ్ళ జగన్నాదగిరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్లు కొల్లు వెంకటేశ్వరరావు,కొండమూరి సత్యనారాయణ,డైరెక్టర్లు కోన సుబ్రహ్మణ్యం , భోక్కా అప్పన్న, వినుు వీరబ్రహ్మం,పెనుమళ్ల, దుగ్గుదురు నీటి సంఘం అధ్యక్షులు, పేపకాయుల నారాయణరావు,లోకాని కృష్ణ చైతన్య,రామచంద్రాపురం నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు, మండల వ్యవసాయ అధికారి వి.అశోక్, ఎంపిటిసి సభ్యులు,కూటమి నాయకులు, అంద్రంగి,ఐతపూడి,తను మళ్ళ, తదితర గ్రామాల రైతులు పాల్గొన్నారు. ఈసందర్బంగా తిరుమల సొసైటీకి తొలిసారిగా విచ్చేసిన ఏఎంసి చైర్మన్ అక్కల రిశ్వంత్రాయ్నిపెనుమళ్ళ సొసైటీ చైర్ పర్సన్ కొల్లు వెంకటేశ్వరరావు సాలువ కప్పి వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని అందజేసి చేసి ఘనంగా సత్కరించారు.అదేవిదంగా సొసైటీ అధ్యక్షులు కొల్లు వెంకటేశ్వరరావుని ఏఎంసి చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ శాలువాకప్పి శ్రీ మాణిక్యంబ సమేత భీమేశ్వరస్వామి చిత్రపటాన్ని అందజేసే ఘనంగా సత్కరించారు.

## మోటారు సైకిల్ మరియు వ్యాన్ డీ ఇద్దరు వ్యక్తులు కు తీవ్ర గాయాలు

యలమంచిలి, నవంబరు25(శ్రీ చక్ర):ఎలమంచిలి మండలం రేగుపాలెం హైవే దగ్గరలో ఉన్న ఫ్లిప్కార్ట్ స్టోర్ నందు కొత్తగా ఉద్యోగంలో చేరడానికి పోతిరెడ్డి పాలెం గ్రామానికి చెందిన ఇత్తంశెట్టి సూర్యనారాయణ(46) మరియు అతని భార్య అయిన సత్యవతి(40) అనువార్లు వారి యొక్క ఏపీ 40 జేజే 0161 అను నెంబర్ గల మోటార్ సైకిల్ పై వెళుతుండగా, సుమారు ఉదయం 8.00 గంటల సమయంలో వారు ఫ్లిప్కార్ట్ ఆఫీస్ ఎదురుగా వచ్చేసరికి తుని వైపు నుండి అనకాపల్లి వైపు వెళ్తున్న ఏపీ 39 డబ్ల్యూ వి 5722 అను నెంబర్ గల టాటా ఇంట్రా వ్యాన్ డ్రైవర్ తన వ్యాన్ ను స్పీడ్ గా అజాగ్రత్తగా నడిపి వెనుక నుండి మోటార్ సైకిల్ ను గుద్దడం వలన మోటార్ సైకిల్ నడుపుతున్న సూర్యనారాయణ తలకు బలమైన గాయాలు అవ్వగ, వెనుకన కూర్చున్న అతని భార్యకు కాళ్లకు మరియు చేతులకు గాయాలైనవి. గాయాలతో ఉన్న ఇరువురిని 108 అంబులెన్స్ లో అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్పత్రికి తరలించి అక్కడ నుండి మెరుగని చికిత్స నిమిత్తం కేజీహెచ్ కు తరలించినారు. ఈ యాక్సిడెంట్ విషయమై ఎలమంచిలి రూరల్ పోలీస్ స్టేషన్ ఎసై ఉప్పేంద్ర కేసు నమోదు పరిచి విచారణ చేస్తున్నట్లు తెలిపారు.





# స్పోర్ట్స్ న్యూస్

## అందుకే మార్కో జాన్సెన్‌కు 6 వికెట్లు: వాషింగ్టన్ సుందర్

గౌహతి పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉందని టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ తెలిపాడు. ఇది మంచి పిచ్ అని, ఓపికగా ఆడితే పరుగులు చేయవచ్చని అభిప్రాయపడ్డాడు. ప్రణాళికలకు తగ్గట్లు ఆడకపోవడంతోనే తమ బ్యాటర్లు విఫలమయ్యారని తెలిపాడు. దూకుడుగా ఆడటం తమ వ్యూహమని, దాన్ని సరిగ్గా అమలు చేయలేకపోయామని అంగీకరించాడు.సౌతాఫ్రికాతో గౌహతి వేదికగా జరుగుతున్న రెండో టెస్ట్‌లో టీమిండియా



దారుణంగా విఫలమైంది. రోడ్డులాంటి బ్యాటింగ్ పిచ్‌పై భారత బ్యాటర్లు తేలిపోయారు. ఇదే పిచ్‌పై సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 489 పరుగుల భారీ స్కోర్ చేస్తే.. భారత్ మాత్రం 201 పరుగులకే ఆలౌటైంది. యశస్వి జైస్వాల్(58), వాషింగ్టన్ సుందర్(48) మినహా మరే బ్యాటర్ స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేదు. భారత బౌలర్లు విఫలమైన వికెట్‌పై సౌతాఫ్రికా పేసర్ మార్కో జాన్సెన్ 6 వికెట్లు తీయడం అందర్నీ ఆశ్చర్యపరిచింది.మూడో రోజు ఆట అనంతరం మీడియాతో మాట్లాడిన వాషింగ్టన్ సుందర్.. పిచ్ పూర్తిగా బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉందని చెప్పాడు. మార్కో జాన్సెన్ ఎత్తుగా ఉండటంతో పాటు సరైన లెంగ్త్‌లో వేయడంతో అతనికి వికెట్లు దక్కాయని తెలిపాడు. ఈ వికెట్‌పై అనూహ్య బౌన్స్ ఏ మాత్రం లేదని స్పష్టం చేశాడు.'ఇదేమి బ్యాటింగ్‌కు కష్టమైన పిచ్ కాదు. ఇది నిజమైన వికెట్. ఇలాంటి పిచ్‌లు భారత్‌లో అరుదుగా ఉంటాయి. క్రీజులో నిలబడితే పరుగులు వస్తాయి. దురదృష్టవశాత్తు మా బ్యాటింగ్ ప్రణాళికలకు తగ్గట్లు సాగలేదు. ఇలాంటి పిచ్‌లపై బ్యాటింగ్ చేసే అవకాశం ఎక్కువగా రాదు. ఈ వికెట్ ఏ మాత్రం అన్‌ఈవెన్(అసమానం)గా లేదు. మార్కో జాన్సన్ సహజంగానే పొడుగ్గా ఉంటాడు. దాంతో అతను గుడ్ లెంగ్త్‌లో బౌలింగ్ చేసి మంచి బౌన్స్ రాబట్టాడు. మేం అతనిలాంటి బౌలర్లను చాలా సార్లు ఎదుర్కొన్నాం. ఈ రోజు మాకు కలిసి రాలేదు. మరో రోజు ఆ బంతులను బాగా ఆడి పరుగులు రాబట్టేవాళ్లం. అప్పుడు అది చాలా భిన్నంగా కనిపించేది.జట్టు అవసరం మేరకు ఏ స్థానంలోనైనా బ్యాటింగ్ చేసేందుకు నేను సిద్దం. ఈ విషయాన్ని నన్ను మరింత ఉత్సాహపరుస్తోంది. ఇది టీమ్ గేమ్. బ్యాటింగ్ ఆర్డర్ మార్పు వల్ల నాకు ఎలాంటి కలవరపాటు లేదు. నేను జట్టు అవసరాలకు తగ్గట్లు ఆడాలని కోరుకునే వ్యక్తిని. కాబట్టి ఎలాంటి పొజిషన్‌లోనైనా బ్యాటింగ్ చేసేందుకు సిద్దంగా ఉంటాను. నా ఆలోచన తీరే ఇలా ఉంటుంది కాబట్టి నాకు ఎలాంటి ఆందోళన లేదు.వర్క్‌లోడ్ అని ఇంట్లో పడుకుంటే ఫలితాలు ఇలానే ఉంటాయి: సునీల్ గవాస్కర్వర్క్‌లోడ్ అని ఇంట్లో పడుకుంటే ఫలితాలు ఇలానే ఉంటాయి: సునీల్ గవాస్కర్నేను ఏ స్థానంలో బ్యాటింగ్ చేసినా ఉత్సాహంగానే ఉంటుంది. జట్టులో వివిధ పాత్రలు పోషించే అవకాశం దక్కుతుందనే సంతోషం కలుగుతోంది. చాలా మందికి ఇలాంటి అవకాశాలు రావు. కాబట్టి ఇది నాకు ఎంకరేజింగ్‌గానే ఉంటుంది.'అని వాషింగ్టన్ సుందర్ చెప్పుకొచ్చాడు.

## కోహ్లీ బ్రో.. రిటైర్మెంట్ వెనక్కి తీసుకో!


టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్‌లో కొనసాగాలని మాజీ క్రికెటర్ శ్రీవాత్స్ గోస్వామి సూచించాడు. అవసరమైతే వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటించి టెస్ట్ ఫార్మాట్ ఆడాలని రిక్వెస్ట్ చేశాడు. ప్రస్తుతం కోహ్లీని టెస్ట్ క్రికెట్ మిస్సవుతుందని, ముఖ్యంగా టీమిండియాకు అతని అవసరం ఉందని అభిప్రాయపడ్డాడు.అంతర్జాతీయ టీ20లతో పాటు టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన విరాట్ కోహ్లీ.. కేవలం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నాడు. వన్డే ప్రపంచకప్ 2027 ఆడటమే లక్ష్యంగా పెట్టుకున్న విరాట్ కోహ్లీ.. అందుకోసం తనకిష్టమైన టెస్ట్ ఫార్మాట్‌కు కూడా గుడ్‌బై చెప్పాడు. కోహ్లీ రిటైర్మెంట్ వెనుక చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌తో పాటు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఉన్నాడని ప్రచారం జరిగింది.అయితే కోహ్లీ, రోహిత్ శర్మ రిటైర్మెంట్ తర్వాత టెస్ట్‌ల్లో టీమిండియా ప్రదర్శన మరీ దారుణంగా తయారైంది. ఇంగ్లండ్ పర్యటనలో ఐదు టెస్ట్‌లను డ్రా చేసుకున్న టీమిండియా.. సొంతగడ్డపై వెస్టిండీస్‌తో రెండు టెస్ట్‌ల సిరీస్‌ను గెలుచుకుంది. కానీ సౌతాఫ్రికాతో రెండు టెస్ట్‌ల సిరీస్‌లో క్లీన్ స్వీప్ దిశగా సాగుతోంది.ముఖ్యంగా కోల్‌కతా వేదికగా జరిగిన తొలి టెస్ట్‌లో టీమిండియా 124 పరుగుల లక్ష్యాన్ని ఛేదించలేక 30 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. గింగిరాలు తిరిగిన స్పిన్ వికెట్‌పై చేతులెత్తేసింది. గౌహతి వేదికగా జరుగుతున్న రెండో టెస్ట్‌లోనూ అదే పేలవ ప్రదర్శనను కొనసాగించింది. ఇదే పిచ్‌పై సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 489 పరుగుల భారీ స్కోర్ చేస్తే.. భారత్ మాత్రం 201 పరుగులకే ఆలౌటైంది.




రోడ్డులాంటి పిచ్‌పై భారత బ్యాటర్లు బోల్తా పడటంతో అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ క్రమంలోనే విరాట్ కోహ్లీ తిరిగి టెస్ట్ టీమ్‌లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.ఇదే విషయాన్ని శ్రీవాత్స్ గోస్వామి ఎక్స్ వేదికగా పేర్కొన్నాడు. 'విరాట్ కోహ్లీ వన్డేలకు వీడ్కోలు పలికి టెస్ట్ క్రికెట్‌లో కొనసాగాలి. ఇక తన వల్ల కాదు అనే రోజు వరకు టెస్ట్‌లు ఆడాలి. టెస్ట్ క్రికెట్ కోహ్లీని ఎంతో మిస్సవుతుంది. కేవలం ఆటగాడిగానే కాదు.. మైదానంలో అతను తీసుకొచ్చే శక్తి, జట్టుపై అతనికి ఉండే ప్రేమ, ఆట పట్ల అతనికి ఉన్న అభిరుచి, ఎలాంటి పరిస్థితుల్లోనైనా గెలవగలమని అతను ఇచ్చే నమ్మకాన్ని జట్టు కోల్పోతుంది.'అని శ్రీవాత్స్ గోస్వామి తన ట్వీట్‌లో పేర్కొన్నాడు. శ్రీవాత్స్ గోస్వామి ట్వీట్‌తో ఏకీభవిస్తున్న నెటిజన్లు.. విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ ఆడాలని రిక్వెస్ట్ చేస్తున్నారు.

## గంభీర్.. నీకు బుద్దుందా: రవి శాస్త్రి

టెస్ట్ క్రికెట్‌లో టీమిండియా మేనేజ్‌మెంట్ ప్రయోగాలపై మాజీ హెడ్ కోచ్ రవి శాస్త్రి ఆగ్రహం వ్యక్తం చేశాడు. పదే పదే బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పులు చేయడం వెనుక మేనేజ్‌మెంట్‌కు ఉన్న ఉద్దేశం ఏంటో తనకు అర్థం కావడం లేదన్నాడు. టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ పేరును ప్రస్తావించకుండా పరోక్షంగా అతనిపై విమర్శలు గుప్పించాడు. అతని ప్రయోగాలు అర్థరహితమని అభిప్రాయపడ్డాడు.సౌతాఫ్రికాతో గౌహతి వేదికగా జరుగుతున్న రెండో టెస్ట్‌లో టీమిండియా దారుణంగా విఫలమైంది. రోడ్డులాంటి బ్యాటింగ్ పిచ్‌పై భారత బ్యాటర్లు తేలిపోయారు. ఇదే పిచ్‌పై సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 489 పరుగుల భారీ స్కోర్ చేస్తే.. భారత్ మాత్రం 201 పరుగులకే ఆలౌటైంది. వాషింగ్టన్ సుందర్‌ను 8వ స్థానంలో బ్యాటింగ్ పంపించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. అంతేకాకుండా పేస్ ఆల్‌రౌండర్‌గా తీసుకున్న నితీష్ కుమార్ రెడ్డికి ఎక్కువగా బౌలింగ్ ఇవ్వకపోవడం.. అతను బ్యాటింగ్‌లో కూడా నిరాశపర్చడంతో గంభీర్‌పై విమర్శల దాడి పెరిగింది. అతన్ని హెడ్ కోచ్ పదవి బాధ్యతల నుంచి తప్పించాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది.ఈ క్రమంలోనే టీమిండియా ఆటతీరుపై మాట్లాడిన రవిశాస్త్రి.. మేనేజ్‌మెంట్ తీరును తప్పుబట్టాడు. 'టీమిండియా మేనేజ్‌మెంట్ ఆలోచన విధానమేంటో నాకు అస్సలు అర్థం కావడం లేదు. ఈ సిరీస్ మొదలైనప్పటి నుంచి తుది జట్టు కూర్పు గురించి నాకేమి అంతు చిక్కడం లేదు. కోల్‌కతా టెస్ట్‌లో నలుగురు స్పిన్నర్లతో బరిలోకి దిగారు. ఎక్స్‌ట్రా స్పిన్నర్‌గా తీసుకున్న వాషింగ్టన్ సుందర్‌తో ఒకే ఓవర్ వేయించారు. అలాంటప్పుడు మీరు స్పెషలిస్ట్ బ్యాటర్‌ను ఆడించాల్సింది. అలా కాకుండా సుందర్‌ను మూడో స్థానంలో ఆడించారు. ఈ మ్యాచ్‌లో అతన్ని నాలుగో స్థానంలో ఆడించకుండా 8వ స్థానంలో బ్యాటింగ్‌కు పంపించారు. అతన్ని అంత లోయరార్డర్ బ్యాటింగ్‌కు ఎలా పంపిస్తారు?'అని రవిశాస్త్రి ప్రశ్నించాడు.ఈ మ్యాచ్‌లో భారత్ ఘోర పరాజయం దిశగా సాగుతోంది. 288 పరుగుల భారీ ఆధిక్యాన్ని అందుకున్న సౌతాఫ్రికా.. టీమిండియా ఫాలో ఆన్ ఆడించకుండా రెండో ఇన్నింగ్స్ ప్రారంభించింది. 450 ప్లస్ లక్ష్యాన్ని నమోదు చేసి రెండో ఇన్నింగ్స్‌కు డిక్లేర్డ్ చేసే అవకాశం ఉంది. ఈ మ్యాచ్‌లో భారత్ ఓటమి తప్పించుకోవాలంటే రెండో ఇన్నింగ్స్‌లో అసాధారణ బ్యాటింగ్ ప్రదర్శన చేయాలి. కానీ ఆ పరిస్థితులు కనిపించడం లేదు.



## భారత ఓపెనర్లు మళ్లీ విఫలం.. ఆఖరి రోజు అద్భుతం జరిగేనా..?




గువాహటి టెస్టులో సమిష్టి వైఫల్యంతో భారత జట్టు భారీ మూల్యం చెల్లించుకునేలా ఉంది. విజయంపై ఆశలు ఆవిరైన వేళ.. కనీసం డ్రా కూడా అసాధ్యం అనిపిస్తోంది. మన బ్యాటర్లు కుప్పకూలిన చోట.. దక్షిణాఫ్రికా భారీ స్కోర్ చేసి మ్యాచ్‌పై పట్టుబిగించింది. రెండో ఇన్నింగ్స్‌లోనైనా బాధ్యతగా ఆడాల్సిన ఓపెనర్లు 21 పరుగులకే పెవిలియన్ చేరారు. దాంతో.. నాలుగో రోజు ఆట ముగిసే సరికి టీమిండియా27 పరుగులు చేసింది. ఇంకా విజయానికి 522 పరుగులు కావాలి. ఎనిమిది వికెట్లు ఉన్నా.. సిరీస్ సమం చేయాలంటే సఫారీ బౌలర్లను కాచుకొని రోజంతా నిలబడడం గగనమే.సిరీస్‌లో వెనకబడిన భారత జట్టు గువాహటిలోనూ అదే తడబాటు కొనసాగిస్తోంది. మ్యాచ్‌పై పట్టు సాధించే అవకాశాల్ని సృష్టించుకోలేకపోయింది. నాలుగో రోజు దక్షిణాఫ్రికా బ్యాటర్లకు కళ్లెం వేయలేక భారీ స్కోర్ సమర్పించుకుంది. సఫారీ టీమ్ రెండో ఇన్నింగ్స్‌ను 260/5 వద్ద డిక్లేర్ చేసింది. అనంతరం 549 లక్ష్యంతో ఇన్నింగ్స్ ఆరంభించిన టీమిండియాకు మార్కో జాన్సెన్ షాకిస్తూ.. ఓపెనర్ యశస్వీ జైస్వాల్(13)ను పెవిలియన్ పంపాడు.కాసేపటికే నాలుగు పరుగుల తేడాతో కేఎల్ రాహుల్(6)ను హార్మర్‌ను బౌల్డ్ చేశాడు. అనంతరం.. నైట్‌వాచ్‌మన్ కుల్దీప్ యాదవ్(4 నాటౌట్).. సాయి సుదర్శన్ (2 నాటౌట్) వికెట్ కాచుకున్నారు. దాంతో, నాలుగో రోజు ఆట ముగిసే సరికి 2 వికెట్ల నష్టానికి 227 పరుగులు చేసింది. సిరీస్ సమం చేయాలంటే ఐదో రోజు మిడిలార్డర్ బ్యాటర్లు గొప్పగా పోరాడాల్సి ఉంది. అలా కాదని మళ్లీ చేతులెత్తేశారంటే సఫారీ జట్టు క్లీన్‌స్వీప్ చేయడం పక్కా.తొలి రెండు రోజు నుంచి ఆధిపత్యం చెలాయించిన దక్షిణాఫ్రికా గువాహటి టెస్టులో డ్రైవింగ్ సీట్లో ఉంది. రోడ్డులాంటి ట్రాక్ మీద భారత బౌలర్లు ప్రభావం చూపలేకపోవడంతో ట్రిస్టన్ స్టబ్స్(94), టోనీ డీజోర్జి(49)లు సఫారీలకు భారీ ఆధిక్యం అందించారు. మార్కో జాన్సెన్(6-48) చెలరేగడంతో టీమిండియాను 201కే ఆలౌట్ చేసిన.. పర్యాటక జట్టు నాలుగో రోజూ అదరగొట్టింది. ఓవర్ నైట్ స్కోర్‌తో ఆట కొనసాగించిన దక్షిణాఫ్రికా ఓపెనర్లను తొలి సెషన్లోనే రవీంద్ర జడేజా ఔట్ చేసి బ్రేకిచ్చాడు. ఆ తర్వాత వచ్చిన కెప్టెన్ తెంబా బవుమా(3)ను సుందర్ వెనక్కి పంపాడు. దాంతో.. ప్రత్యర్థిని రెండో సెషన్‌లోపే చుట్టేస్తారనిపించింది.కానీ.. ట్రిస్టన్ స్టబ్స్(94), డిజోర్జి(49)లు క్రీజులో పతనాన్ని అడ్డుకొని స్కోర్‌బోర్డును ఉరికించారు. నాలుగో వికెట్‌కు వీరిద్దరూ సెంచరీ భాగస్వామ్యంతో సఫారీల ఆధిక్యాన్ని 450 దాటించారు. రెండో సెషన్ తర్వాత దూకుడు పెంచిన స్టబ్స్ సెంచరీ కోసం యత్నించి జడ్డూ ఓవర్లో బౌల్డయ్యాడు. 260 వద్ద అతడి వికెట్ పడిన వెంటనే బవుమా ఇన్నింగ్స్ డిక్లేర్ చేశాడు.

## డిక్లేర్ చేసిన సౌతాఫ్రికా.. టీమిండియా టార్గెట్ 549 పరుగులు




గౌహతి వేదికగా భారత్‌తో జరుగుతున్న రెండో టెస్ట్ మ్యాచ్‌లో పూర్తి ఆధిక్యంలో ఉన్న దక్షిణాఫ్రికా 260/5 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. ఓవర్‌నైట్ స్కోర్ 26/0తో నాలుగో రోజు ఆట ప్రారంభించిన సఫారీల జట్టు.. లంచ్ బ్రేక్ అనంతరం డిక్లేర్ ప్రకటించింది.ఇప్పటికే తొలి ఇన్నింగ్స్‌లో 289 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఇప్పుడు సెకండ్ ఇన్నింగ్స్‌లో 260 పరుగులు చేయడంతో దక్షిణాఫ్రికా 548 పరుగుల ఆధిక్యంలో ఉంది. అంటే.. ఈ టెస్ట్‌లో టీమిండియా గెలవాలంటే 549 పరుగుల టార్గెట్ చేధించాల్సి ఉంది.

## మళ్లీ ఆసుపత్రిలో చేరిన స్మృతి మంధానకు కాబోయే భర్త

భారత మహిళా క్రికెటర్ స్మృతి మంధాన కు కాబోయే భర్త పలాశ్ ముచ్చల్ మళ్లీ ఆసుపత్రిలో చేరారు. రెండు రోజుల క్రితం పలాశ్ వైరల్ ఇన్ఫెక్షన్‌తో సాంగ్లీలోని ఆసుపత్రిలో చేరిన విషయం తెలిసిందే. చికిత్స అనంతరం డిశ్చార్జ్ అయ్యారు. ఇప్పుడు మరోసారి అనారోగ్యానికి గురి కావడంతో ఆసుపత్రిలో చేరారు. మంగళవారం ఉదయం ముంబైలోని ఎస్వీఆర్ ఆసుపత్రిలో చేరినట్లు ఆయన టీమ్ తెలిపింది.కాగా, ఆదివారం స్మృతి-పలాశ్ వివాహం జరగనుండగా.. క్రికెటర్ తండ్రి హఠాత్తుగా అనారోగ్యానికి గురైన విషయం తెలిసిందే. దీంతో హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. దీంతో పెళ్లిని వాయిదా వేశారు. ఆ కాసేపటికే పలాశ్ కూడా అస్వస్థతకు గురికావడంతో ఆయన్ని కూడా ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స అనంతరం డిశ్చార్జ్ అయ్యారు. ఇప్పుడు మళ్లీ ఆసుపత్రిలో చేరడంతో కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కాగా, స్మృతి తండ్రికి, పలాశ్‌కు మంచి అనుబంధం ఉందని.. ఆదివారం అనారోగ్యానికి గురవడాన్ని తట్టుకోలేకపోయిన పలాశ్ దాదాపు నాలుగు గంటల పాటు ఏడుస్తూనే ఉన్నారని అతడి తల్లి పేర్కొంది. దాంతోనే పలాశ్ ఆరోగ్యం క్షీణించినట్లు తెలిపింది. దానికి తోడు వరుస ప్రయాణాలు, సంగీత్, వివిధ కార్యక్రమాల్లో బిజీగా ఉండటంతో సరైన నిద్ర లేకపోవడం, ఇతర కారణాల వల్ల పలాశ్ ఒత్తిడికి లోనై అస్వస్థతకు గురైనట్లు అతడి టీమ్ పేర్కొంది.



# శీతాకాలంలో ఈ ఆకుకూర తింటే.. బరువు తగ్గడమే కాదు కంటికి కూడా మంచిది..!




బతువా ఆకుకూర.. ఇది మనకు అంతగా పరిచయం లేని ఆకుకూర. దీన్ని పప్పుకూర ఆకు అని కూడా పిలుస్తుంటారు. బతువా ఆకుకూరను ఉత్తర భారతదేశంలో ఎక్కువగా తీసుకుంటూ ఉంటారు. ముఖ్యాంగా శీతాకాలంలో ఈ ఆకుకూర కచ్చితంగా తింటుంటారు. బతువా ఆకులు.. బాతు కాలు ఆకారంలో ఉంటాయి. ఈ ఆకులను ఆయుర్వేద చికిత్సలోనూ ఉపయోగిస్తారు. బతువా ఆకుకూర తినడానికి టేస్ట్‌గా ఉండటమే కాదు.. దీనిలో పోషకాలూ అధికంగా ఉంటాయి. బతువా ఆకుకూరలో విటమిన్ ం, ః, అ, ఐరన్, పొటాషియం, కాల్షియం, ఫాస్ఫరస్ వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. ఈ ఆకుల్లో ఫైబర్ కూడా అధికంగా ఉంటుంది. బతువా ఆకుకూర మన డైట్‌లో చేర్చుకుంటే ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చో.. ఈ స్టోరీలో చూద్దాం.బతువా చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇది శరీరంలో రక్తాన్ని శుద్ధి చేస్తుంది. రక్తంలో వ్యర్థాల కారణంగా మొటిమలు, చర్మం సమస్యలు ఎదురవుతాయి. బతువా ఆకులు రక్తాన్ని శుద్ధి చేసి.. మచ్చలేని చర్మాన్ని అందిస్తుంది.బతువా ఆకులను జ్యూస్ చేసుకుని ఖాళీ కడుపుతో తీసుకోవచ్చు. బతువా పరాఠాలు కూడా తయారు చేసుకోవచ్చు. బతువా ఆకుకూరతో పప్పు కూడా తయారు చేసుకోవచ్చు. మరికొందరు రైతా రూపంలోనూ తింటారు, ఇది శరీరాన్ని హైడ్రేట్ చేస్తుంది గమనిక: ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.బతువాలో ఫైబర్ అధికంగా ఉంటుంది, దీనిలో నీటి శాతం కూడా అధికంగా ఉంటుంది. ఫైబర్ జీర్ణక్రియకు మేలు చేస్తుంది. ఇది పేగు కదలికలను మెరుగుపరుస్తుంది. బతువా ఆకుకూర మన ఆహారంలో చేర్చుకుంటే గ్యాస్ట్రిక్, ఎసిడిటీ వంటి జీర్ణక్రియ సమస్యలు దూరం అవుతాయి. అంతేకాదు మలబద్ధకం సమస్యలు ఈ ఆకుకూర పరిష్కరిస్తుంది. మలబద్ధకం ఉన్నవారు ఖాళీ కడుపుతో బతువా ఆకుల రసం తాగితే మంచిది.ఈ రోజుల్లో వయస్సుతో తేడాలేకుండా.. దృష్టి సమస్యలతో చాలామంది ఇబ్బంది పడుతున్నారు. కంటిని ఆరోగ్యంగా ఉంచడానికి బతువా ఆకుకూర సహాయపడుతుంది. శరీరంలో జింక్ లోపం కంటిపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. బతువా ఆకుల్లో జింక్, ఐరన్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి కంటి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. దృష్టిని మెరుగుపరుస్తాయి.బతువా ఆకుకూరలో విటమిన్లు, ఫైబర్ అధికంగా ఉంటుంది. దీనిలో నీటి శాతం కూడా అధికంగా ఉంటుంది. ఈ పోషకాలు వెయిట్ లాస్ జర్నీని సులభతరం చేస్తాయి. అంతేకాదు దీనిలో కేలరీలు తక్కువగా ఉంటాయి. ఇది కేలరీ ఇన్‌టేక్‌ను తగ్గిస్తుంది. బతువా ఆకుల్లో జింక్, అమైనో యాసిడ్స్, ఐరన్, మెగ్నీషియం సమృద్ధిగా ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్‌ను కరిగించడానికి సహాయపడతాయి, బరువు తగ్గడానికి తోడ్పడతాయి.

# చలికాలంలో ఆరోగ్యంగా, ఫిట్ గా ఉండాలంటే ఈ జ్యూస్ లు తాగాలి!!

చలికాలం మన ఆరోగ్యం కోసం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలి. చలికాలం ఆరోగ్యం విషయంలో శ్రద్ధ తీసుకోకపోతే అనేక అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. ముఖ్యంగా చలికాలం తీసుకోవలసిన ఆహారం విషయంలో జాగ్రత్తలు పాటించాలి. చలికాలంలో తాగే పానీయాల విషయంలో జాగ్రత్త పాటించాలి. చలికాలంలో మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఫిట్ గా ఉండడానికి కొన్ని జ్యూస్ లు ఎంతో మేలు చేస్తాయి.ముఖ్యంగా ఏడు రకాలు జ్యూస్ లు చలికాలంలో మీ ఆరోగ్యాన్ని కాపాడతాయి. ప్రస్తుతం మనం అవేమిటో తెలుసుకుందాం. చలికాలంలో బీట్రూట్ జ్యూస్ తాగడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది. ఇది మన శరీరంలో రక్తం మొత్తాన్ని పెంచుతుంది. అంతేకాకుండా ఆక్సిడెంట్ రవాణాను వేగవంతం చేస్తుంది.చలికాలంలో ఉసిరికాయ రసం తాగడం కూడా ఆరోగ్యానికి మంచిదని చెబుతున్నారు. ఇందులో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది మన శరీరంలో రోగనిరోధక శక్తిని పెంపొందించడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. చలికాలంలో రోజు క్యారెట్ జ్యూస్ తాగితే మంచిదని చెబుతున్నారు. క్యారెట్ జ్యూస్ లో ఉండే పోషకాలు మన ఆరోగ్యాన్ని కాపాడడానికి ప్రభావంతంగా పనిచేస్తాయి.ఇక చలికాలంలో పాలకూర జ్యూస్ తాగితే మంచిదని, ఇది ఆరోగ్యాన్ని పెంచుతుందని చెబుతున్నారు. పాలకూర జ్యూస్ తోటి కూడా శరీరంలో రక్తం పెరగడమే కాకుండా, వ్యాధులతో పోరాడే శక్తి కూడా పెరుగుతుంది. చలికాలంలో పరిమిత పరిమాణంలో విటమిన్ సి పుష్కలంగా ఉండే నారింజ రసాన్ని కూడా తీసుకోవచ్చని చెబుతున్నారు.అంతేకాకుండా విటమిన్ సి అధికంగా ఉండే టమాటా జ్యూస్ కూడా శీతాకాలంలో ఆరోగ్యానికి మేలు చేకూరుస్తుందని ఇందులో మన ఆరోగ్యానికి అవసరమైన పోషకాలు తగినంత పరిణామంలో ఉంటాయని చెబుతున్నారు. చలికాలంలో దానిమ్మ రసం తీసుకోవడం చాలా ప్రయోజనకరంగా ఉంటుందని చెబుతున్నారు. దానిమ్మ రసం తీసుకోవడం వల్ల శరీరంలో రక్తప్రసరణ పెరిగి శరీరానికి బలం చేకూరుతుంది.కాబట్టి చలికాలంలో ఏమైనా తాగాలి అనుకుంటే ఆరోగ్యంగా , ఫిట్ గా ఉంచే ఈ పానీయాలను తాగాల్సిన అవసరం ఉంది.



# పిల్లలు పళ్ళు తోమేటప్పుడు ఇలా చేయకపోతే దంతాలు పాడవుతాయి..



పెద్దవారితో పోల్చితే పిల్లల వళ్ళు త్వరగా పాడవుతాయి. దీనికి ముఖ్య కారణం దంతాలకు సరైన రక్షణ లేకపోవడమే. పిల్లల దంతాలు పాడవ్వకుండా ఉండాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకోండి.పిల్లల పళ్ళు తోమడం మొదలుపెట్టినప్పుడు వారు చాలా ఎక్కువగా ఎగ్జైట్‌గా ఉంటారు. అదే విధంగా, వారి పేస్టు తియ్యగా ఉంటుంది. దీంతో వారు ఎక్కువగా పేస్టు తీసుకుని పళ్ళు తోముతారు. దీని వల్ల పేస్టు వేస్టు అవుతుంది. పేరెంట్స్ కూడా వారు తోముతున్నారు కదా అని వదిలేస్తారు. ఇలా చేస్తే వారి పళ్ళపైనే పేస్టు ఉంటుంది. అది పట్టించుకోకపోతే పళ్ళు పుచ్చిపోయే అవకాశం ఉంది. కాబట్టి, అలా కాకుండా ఉండేలా చూడండి.పిల్లలకి పళ్ళు తోమేటప్పుడు కొన్ని విషయాలు గుర్తుంచుకోవాలి. కొంతమంది పిల్లల బ్రష్‌ని గట్టిగా బ్రష్ చేస్తారు. ఇలా బ్రష్ చేయడం వల్ల దంతాల నుంచి ఎనామిల్ తొలగిపోతుంది. అందువల్ల, మీ దంతాలను క్రమం తప్పకుండా బ్రష్ చేయడం నేర్పించాలి. అదే విధంగా, పిల్లల పేస్ట్ ఏది పడితే అది వాడతారు. అలావద్దు. అది చాలా మైల్డ్‌గా ఉండాలి.చాలా మంది పేరెంట్స్ పిల్లలకి పళ్ళు తోమడం అనేది పట్టించుకోరు. భోజనం చేయగానే పడుకునేలా చూస్తారు. దీని వల్ల పిల్లల దంతాలు త్వరగా పాడవుతాయి. ఎందుకంటే రోజంతా పిల్లలు స్వీట్స్, చాక్లెట్స్ తింటారు. రాత్రుళ్ళు పళ్ళు తోమకపోతే వాటి అవశేషాలు దంతాలకి అతుక్కుపోతాయి. దీని వల్ల పళ్ళు త్వరగా పుచ్చిపోతాయి. కాబట్టి, రాత్రుళ్ళు పళ్ళు తోముకునేలా చూడండి.రాత్రుళ్ళు పళ్ళు తోమితే పిల్లల దంతాల నుండి బ్యాక్టీరియా తగ్గుతుంది. క్రిములు ఏర్పడవు. పళ్ళు తెల్లగా మారతాయి. చిగుళ్ళ సమస్యలు రావు. దంతాలు దృఢంగా ఉంటాయి. చిగుళ్ళు హెల్దీగా ఉంటాయి. ఇవన్నీ కూడా జీర్ణ సమస్యలు రాకుండా చేస్తాయి. అందువల్ల కడుపులో అసిడిటీ రాకుండా ఉంటుంది. రాత్రి హాయిగా నిద్రపోయేలా చేస్తుంది. కాబట్టి, రాత్రి పూట పళ్ళు తోముకునేలా చూడండి.అదే విధంగా పిల్లలు ఎక్కువసేపు బ్రష్ చేయడం దంతాల ఆరోగ్యానికి మంచిది కాదు. పిల్లలకు కూడా ఇదే చెప్పాలి. దంతాలపై అన్ని భాగాలపై బ్రష్ చేయించడం నేర్పించాలి. దీని వల్ల క్యావిటీస్ రావు. అదే విధంగా నోటిని చక్కగా క్లీన్ చేయడం నేర్పించాలి. పేస్టు పళ్ళపై ఉండొద్దు.

# చలికాలంలో చంపేసేలా పొడిదగ్గు.. మీ ఇంట్లోనే మూడు గొప్ప ఆయుర్వేద నివారణలు!!

చలికాలం మొదలైన దగ్గరనుంచి జలుబు, దగ్గులతో ఇబ్బంది పడుతున్న వారు ఎంతోమంది ఉన్నారు. ముఖ్యంగా ఈ సీజన్లో దగ్గు వచ్చిందంటే ఒక పట్టాన వదలదు. కాస్త చల్లటి నీళ్లు తాగినా, చలిగాలి ఒంటికి తగిలినా దగ్గు మొదలవుతుంది. ఈ దగ్గు విపరీతంగా మారినప్పుడు కనీసం నిద్ర కూడా పోలేని పరిస్థితి వస్తుంది. విపరీతంగా



ఛాతిలో నొప్పి రావడంతో పాటు, గొంతు నొప్పి కూడా బాధిస్తుంది. తులసి పొడి దగ్గుకి మన ఇంట్లోనే అద్భుతమైన ఆయుర్వేద నివారణలు ఉన్నాయి. వాటిని గురించి తెలుసుకునేందుకే ఈ కథనం. పొడి దగ్గును తగ్గించడానికి తులసి ఎంతో బాగా పనిచేస్తుంది. తులసి ఒక ఆయుర్వేదిక దివ్య ఔషధంగా దగ్గుకి పనిచేస్తుంది. శ్వాస కోశ ఇబ్బందులు, శ్లేష్మాన్ని తొలగించడంలో తులసి ఎంతో బాగా ఉపయోగపడుతుంది . తులసి సహజ సిద్ధమైన యాంటీ బ్యాక్టీరియల్ ఏజెంట్ కావడంతో ఇది ఇన్ఫెక్షన్ తో పోరాడుతుంది. 'హనుమాన్' హీరో సంచలన నిర్ణయం అల్లం పొడి దగ్గుని తగ్గించడానికి ఆయుర్వేదంలో దివ్య ఔషధంగా చెప్పబడిన మరొక పదార్థం అల్లం. అల్లం కఫాన్ని తగ్గించడంతో పాటుగా, ఇన్ఫెక్షన్లతో పోరాడుతుంది. అల్లం గొంతు వాపుని తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. అల్లంలో యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ మైక్రోబయల్ లక్షణాల వల్ల ఇది పొడి దగ్గును కంట్రోల్ చేయడానికి ఉపయోగపడుతుంది. అల్లం, తేనెతో పాటు, అల్లాన్ని వేసి హెర్బల్ టీ తయారు చేసుకొని తాగినట్లయితే పొడి దగ్గు నుండి ఉపశమనం లభిస్తుంది. పసుపు గొంతు నొప్పి నుండి ఉపశమనం పొందడానికి, పొడి దగ్గు నుండి రిలీఫ్ పొందడానికి పసుపు చాలా బాగా పనిచేస్తుంది. వేడి పాలలో పసుపు వేసుకొని తాగడం వల్ల దగ్గు నుండి రిలీఫ్ లభిస్తుంది పసుపులో ఉండే శక్తివంతమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు పొడి దగ్గు నుండి ఉపశమనం కలిగిస్తాయి. పసుపు రోగ నిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తుంది. అనేక ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా యాంటీ బాడీ ప్రతిస్పందనలను పసుపు ప్రేరేపిస్తుంది. పొడి దగ్గుతో బాధపడుతున్న వారు వీటిని ఉపయోగించడం వల్ల ఉపశమనం పొందుతారు.

# బరువు తగ్గేందుకు పసుపునీళ్ళ మంత్రం!!

చాలా మంది బరువు తగ్గడం కోసం రకరకాల ప్రయోగాలు చేస్తూ ఉంటారు. అయితే మన ఇంట్లో ఉండే పదార్థాలతోనే మనం ఈజీగా బరువు తగ్గొచ్చు అని చెబుతున్నారు నేచురోపతి వైద్యులు. బరువు తగ్గించడంలో పసుపు చాలా ముఖ్యమైన పాత్రను పోషిస్తుందని చెబుతున్నారు. ప్రతిరోజు పసుపు నీళ్లను తీసుకుంటే బరువు తగ్గడం మాత్రమే కాదు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలుగుతాయని చెబుతున్నారు. భారతీయులు వంటగదిలో ఉపయోగించే మసాలా దినుసులు ఆహారం రుచి పెంచడానికి మాత్రమే కాకుండా, ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. అటువంటి వాటిలో పసుపు చాలా ముఖ్యమైనది. పసుపు అనేక ఔషధ గుణాలతో కూడి ఉంటుంది. పసుపులో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ ఎలిమెంట్లు, యాంటీ బయాటిక్స్ మెరుగ్గా ఉంటాయి. 'హనుమాన్' హీరో సంచలన నిర్ణయం పసుపులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ ఎలిమెంట్స్ బరువు తగ్గడానికి బాగా సహాయపడతాయి. దీనికి చేయవలసిందల్లా.. ఉదయాన్నే ఖాళీ కడుపుతో పసుపు నీళ్లను తీసుకోవాలి. దీనివల్ల శరీరంలో కొవ్వు వేగంగా కరుగుతుంది. పసుపు నీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం రోగ నిరోధక శక్తిని బలోపేతం చేయడం మాత్రమే కాకుండా పసుపులో ఉండే కర్కుమిన్ శరీరంలోని కొవ్వును బాగా తగ్గిస్తుంది. ంఖఅఅ అప్ట్రతివట పసుపు నీటిని తయారు చేసుకోవడానికి రెండు కప్పుల నీటిలో ఒక స్పూన్ పసుపు వేసి మరిగించాలి. ఈ నీరు ఒక కప్పు అయ్యేవరకు మరిగించి వడపోసి అందులో తేనె మిక్స్ చేసి తాగాలి. ఇక ఇందులో నల్ల మిరియాల పొడి, ఉప్పు కూడా వేసుకోవచ్చు. ఈ పసుపు నీటిని క్రమం తప్పకుండా రోజు తాగడం వల్ల బరువు తగ్గడం మాత్రమే కాకుండా, కీళ్ళ నొప్పులు ఉన్నవారికి కీళ్ల నొప్పులు బాగా తగ్గుతాయి. అధిక రక్తపోటు సమస్య ఉన్నవారు ప్రతిరోజు ఉదయం ఖాళీ కడుపుతో పసుపు నీరు తాగితే, వారికి బీపీ తగ్గుతుంది. పసుపు నీరు తాగడం వల్ల కొలెస్ట్రాల్ కూడా గణనీయంగా తగ్గుతుంది. ఫలితంగా మీరు బరువు తగ్గుతారు. కాబట్టి క్రమం తప్పకుండా పసుపును పరకడుపున తీసుకుంటే మంచి ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.





# ఈ జ్యూస్ తో వృద్ధాప్యంలో కూడా యవ్వనంగా ఉంటారు!!



వయసు పెరిగినా యవ్వనంగా, ఫిట్ గా ఉండాలని ఎవరు కోరుకోరు చెప్పండి.. ప్రతి ఒక్కరూ తమ వయసు ఎంత అయినప్పటికీ యవ్వనంగా కనిపించాలని కోరుకుంటారు. ఇక అలా యవ్వనంగా కనిపించాలి అనుకునే వారికి ఓ అద్భుతమైన ఆకు ఊహించని మంచి ఫలితాలను ఇస్తుంది. అదే మునగాకు. మునగాకు పోషకాల గని. మునగాకుల్లో మనకు కావాల్సిన పోషకాలు విటమిన్లు, మినరల్స్ సంవృద్ధిగా ఉంటాయి. క్యారెట్ తింటే వచ్చే విటమిన్ ఏ ని పది రెట్లు మునగాకుతో పొందవచ్చు. పాల నుండి లభించే కాల్షియం 17 రెట్లు మునగాకు నుండి వస్తుంది. అరటిపండు నుండి పొందే పొటాషియం 15 రెట్లు మునగాకు నుండి లభిస్తుంది. అలాంటి మునగాకు మనల్ని 300రోగాల నుండి కాపాడుతుంది. మునగాకు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. మునగాకు జ్యూస్ తాగితే ఎప్పటికీ యవ్వనంగా, ఫిట్ గానే ఉంటారు అన్నది ప్రతి ఒక్కరూ నమ్మవలసిన నిజం. మునగాకు జ్యూస్ రోజూ తాగడం వల్ల కలిగే ప్రయోజనాల విషయానికి వస్తే శరీరాన్ని బలోపేతం చేయడానికి మునగాకు ఎంతో ఉపయోగపడుతుంది. ఇందులో క్యాల్షియం మరియు మెగ్నీషియం ఉంటాయి. ఇవి ఎముకలను బలోపేతం చేస్తాయి. మునగాకు జ్యూస్ మధుమేహ వ్యాధిగ్రస్తులు రోజు తీసుకోవాలి. ఇది రక్తంలో చెక్కర స్థాయిలను తగ్గించడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. శరీరంలో పేరుకుపోయిన మలినాలను శుభ్రం చేస్తుంది. రక్తాన్ని శుద్ధి చేస్తుంది. మునగాకు రసాన్ని ప్రతిరోజు తాగడం వల్ల మీ జీర్ణ వ్యవస్థ కూడా శుభ్రం అవుతుంది. అల్సర్ల ప్రమాదాన్ని తగ్గించడానికి ఇది ఎంతో చక్కగా పనిచేస్తుంది. మునగాకు రసాన్ని తాగడం వల్ల కంటి చూపు మెరుగుపడుతుంది. చర్మం యవ్వనంగా మారుతుంది. మీ వయసు ఎంత అయినప్పటికీ ఎవర్ యూత్ గా కనిపిస్తారు. కాబట్టి మునగాకు యొక్క ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని వృద్ధాప్యంలో కూడా యవ్వనంగా ఉండాలనుకునేవారు క్రమం తప్పకుండా మితంగా మునగాకు జ్యూస్ ను తీసుకోండి. ఇక మునగాకు జ్యూస్ ఏ విధంగా తీసుకోవాలో నేచురోపతి వైద్యులను సంప్రదించి తెలుసుకోండి.

# పొడి చర్మం, పొడిబారిన జుట్టు, పెదవుల పగుళ్ల నివారణకు నాభిలో నాలుగు నూనెలు!!

చలికాలంలో చర్మం పొడిబారటం సర్వసాధారణంగా జరుగుతుంది. కానీ కొన్నిసార్లు ఈ సమస్య విపరీతంగా ఎక్కువగా ఉంటుంది. చర్మం పొడిబారే సమస్య నుంచి ఉపశమనం పొందడం కోసం నూనెలు, మాయిశ్చరైజింగ్ క్రీములు రాసినప్పటికీ ఎలాంటి ఫలితం ఉండదు.ఒక్క చర్మం మాత్రమే కాదు పెదవుల విషయంలో కూడా పెదవులు పొడిబారి పగిలిపోయి ఇబ్బందిని కలిగిస్తాయి. అయితే చలికాలంలో ఈ సమస్య నుండి ఉపశమనం పొందడం కోసం నాలుగు రకాల నూనెలు బాగా పనిచేస్తాయి. అయితే చర్మంపై పైపూత గానే కాకుండా, నాభిలో కూడా నాలుగు రకాల నూనెలు వేసుకుంటే దాని ఫలితం చర్మం పైన కనిపిస్తుంది. చలికాలంలో పెదవుల పగుళ్లు వచ్చిన వారు పెదవులపై పగుళ్లు తగ్గకపోతే ప్రతిరోజు నాభిపై ఆవాల నూనె రాసుకోవడం వల్ల శరీరానికి మేలు జరుగుతుంది. పెదవుల పగుళ్ల కోసం ప్రతిరోజు నిద్ర వేళకు ముందు నాభిలో స్వచ్ఛమైన ఆవాల నూనెను రాసుకోవాలి. ఇది పెదవుల పగుళ్లను కొద్దిరోజుల్లోనే తగ్గిస్తుంది. 'హనుమాన్' హీరో సంచలన నిర్ణయం ఇక విపరీతంగా మడమలు పగిలి ఇబ్బంది పడుతున్న వారు కొబ్బరి నూనెను పగిలిన మడమల మీద రాయాలి. అంతేకాదు ప్రతిరోజు పడుకునే ముందు కొద్దిగా కొబ్బరి నూనెను నాభిలో వేసుకోవడం వల్ల మడమల పగుళ్ల నుండి ఉపశమనం వస్తుంది.ఇక పొడి చర్మంతో ఇబ్బంది పడుతున్న వారు, చర్మం సాఫ్ట్ గా మారేందుకు నువ్వుల నూనెను రాయాలి. ంఖఅఅ ప్రతిరోజు రాత్రి పడుకునే ముందు నువ్వుల నూనెను నాభిపై రాస్తే పొడి చర్మ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. అంతేకాదు జుట్టు పొడిబారే సమస్య నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. ఇక కంటి చూపు మెరుగుపడాలంటే రాత్రి పడుకునే ముందు నాభిలో ఆలివ్ ఆయిల్ రాసుకోవాలి. ఇలా చేస్తే కంటి చూపు మెరుగు పడుతుంది. ఇక చర్మం పొడిబారే సమస్యలను తగ్గించడానికి, చర్మం స్మూత్ గా ఉండడానికి నువ్వుల నూనె, కొబ్బరి నూనె, ఆవాల నూనె, ఆలివ్ ఆయిల్ లను బొడ్డులో వేసుకుంటే కొద్దిరోజుల్లోనే మంచి ఫలితం వస్తుందని చెప్తున్నారు. మరి ఇంకెందుకాలస్యం మన శరీరంలోని అనేక అవయవాలను, శరీర భాగాలను ఆరోగ్యంగా ఉంచే ఈ ఆయిల్స్ ను ట్రై చెయ్యండి.





# సినిమా




## మెగా వర్సెస్ మెగా... మెగా ఫ్యాన్స్‌లో టెన్షన్

మెగా ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న చిరంజీవి నటిస్తున్న 'మన శంకరవరప్రసాద్ గారు' సినిమా 2026 సంక్రాంతికి విడుదల కాబోతున్న విషయం తెల్సిందే. అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాకు ఇతర హీరోల సినిమాలతో కాస్త పోటీ ఎక్కువగానే ఉంటుంది అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అయితే 2025 సంక్రాంతికి వచ్చిన సంక్రాంతికి వస్తున్నాం సినిమాకు ఇతర సినిమాలతో కఠినమైన పోటీ ఎదురైనప్పటికీ అనిల్ రావిపూడి తన ఎంటర్‌టైన్‌మెంట్‌తో విజయాన్ని సొంతం చేసుకున్నాడు. సంక్రాంతికి సంక్రాంతికి వస్తున్నాం విజేతగా నిలవడంతో మిగిలిని సినిమాలు పర్వాలేదు అనిపించుకున్న వసూళ్లు రాబట్టడంలో విఫలం అయ్యాయి. అందుకే 2026 సంక్రాంతికి కూడా మన శంకర వరప్రసాద్ గారు పై చేయి సాధిస్తాడు అనే నమ్మకంను మెగా ఫ్యాన్స్ వ్యక్తం చేస్తున్నారు.మన శంకరవర ప్రసాద్ గారు వస్తున్నారు... సంక్రాంతి సీజన్ విషయంలో ఎలాంటి ఇబ్బంది లేదు, అనిల్ రావిపూడి పై నమ్మకం, ఇతర హీరోలతో పోల్చితే చిరంజీవి స్ట్రాంగ్ గా ఉండటం వల్ల మన శంకరవరప్రసాద్ గారు సినిమా హిట్ కావడం ఖాయం అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అయితే సమ్మర్‌లో విడుదల కాబోతున్న మెగా హీరోల సినిమాల విషయంలో ఒకింత ఆందోళన కనిపిస్తోంది. 2026 సమ్మర్ ను మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తన పెద్ది సినిమాతో ప్రారంభించేందుకు రెడీ అవుతున్నాడు. సుకుమార్ శిష్యుడు అయిన బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న పెద్ది సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. అందుకే మార్చి 2026 లో విడుదల కాబోతున్న పెద్ది సినిమా పెద్ద విజయాన్ని సొంతం చేసుకుంటుంది అనే విశ్వాసం వ్యక్తం అవుతోంది. ఇప్పటికే సినిమాకు పాజిటివ్ బజ్ క్రియేట్ అయ్యే విధంగా టీజర్, పాట వచ్చి ఫ్యాన్స్‌తో పాటు అన్ని వర్గాల వారిని మెప్పించాయి. సమ్మర్‌లో మెగా హీరోల సినిమాలు... 2026 సమ్మర్‌లోనే ఉప ముఖ్యమంత్రి, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా హరీష్ శంకర్ కాంబోలో రూపొందుతున్న ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా రాబోతున్న విషయం తెల్సిందే. ఇప్పటికే షూటింగ్ దాదాపుగా పూర్తి అయింది. తల్చుకుంటే సినిమాను వెంటనే పూర్తి చేసి డిసెంబర్ లేదా జనవరిలో విడుదల చేసే అవకాశం ఉంది. కానీ పోటీ ఉన్న కారణంగా సమ్మర్ కి నిర్మాతలు ఫిక్స్ అయ్యారు. ఏప్రిల్ నెలలో ఈ సినిమా ఉంటుంది. అంటే పెద్ది వచ్చిన చాలా తక్కువ గ్యాప్ లోనే ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా విడుదల ఉండే అవకాశం ఉందని తెలుస్తోంది. పవన్ కళ్యాణ్ కి జోడీగా ఈ సినిమాలో శ్రీలీల నటిస్తున్న విషయం తెల్సిందే. ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా విడుదలైన చాలా తక్కువ గ్యాప్‌లోనే మెగాస్టార్ చిరంజీవి నటించిన మరో మూవీ విశ్వంభర విడుదల ఉంటుంది అని మెగా కాంపౌండ్ ద్వారా సమాచారం అందుతోంది. చిరంజీవి, పవన్ కళ్యాణ్, రామ్ చరణ్ సినిమాలు... చిరంజీవి విశ్వంభర సినిమాను మే నెలలో విడుదల చేసి తీరాలని నిర్మాత, దర్శకుడు గట్టి ప్రయత్నాలు చేస్తున్నారట. ఆ సినిమా ఏడాది కాలంగా వాయిదా పడుతూ వస్తుంది. కనుక ఇంకా ఆలస్యం చేయకుండా 2026 సమ్మర్ లో విడుదల చేయడం కన్ఫర్మ్ అంటున్నారు. ఈ సినిమాలు కాకుండా సాయి ధరమ్ తేజ్ నటిస్తున్న భారీ బడ్జెట్ మూవీ సంబరాల ఏటి గట్టు సినిమాను సైతం 2026 సమ్మర్‌కి ప్లాన్ చేస్తున్నారు. 2026 మే నెలలోనే సినిమాను విడుదల చేస్తామని ఆ మధ్య మేకర్స్ చెప్పుకొచ్చారు. అధికారికంగా డేట్ రావాల్సి ఉంది. మరో వైపు వరుణ్ తేజ్ సినిమాను సైతం వచ్చే సమ్మర్ కి ప్లాన్ చేస్తున్నారు. దాంతో 2026 సమ్మర్ మొత్తం మెగా హీరోల సినిమాతో ప్యాక్ చేయబడినట్లుగా అవుతుంది. అన్ని సినిమాలకు కావాల్సినంత గ్యాప్ ఉండే అవకాశాలు ఉన్నాయి. అయితే ఫ్యాన్స్ మాత్రం ఏ సినిమా ఎలా ఉంటుంది, ఒక మెగా మూవీ మరో మెగా మూవీకి పోటీగా ఏమైనా మారుతుందా అనే టెన్షన్‌లో ఉన్నారు. ఇదే సమయంలో మెగా ఫ్యాన్స్‌లు బ్యాక్ టు బ్యాక్ మూవీస్ తో ఎంజాయ్ చేసేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.






## ప్రియదర్శి స్టైల్లో సినిమా..కానీ ఆయనకు స్టైలే లేదు!



: కమెడియన్ గా పరిచయమైన ప్రియదర్శి కెరీర్ ఇప్పుడు ఎలా సాగుతుందన్నది చెప్పాల్సిన పనిలేదు. 'పెళ్లి చూపుల'తో వెలుగులోకి వచ్చిన ప్రియదర్శి అనతి కాలంలోనే బిజీ నటుడిగా మారాడు. తనదైన విలక్షణ నటనతోనే అది సాద్యమైంది. రెగ్యులర్ నటులకు భిన్నంగా ప్రియదర్శి పెర్ఫార్మెన్స్ ఉండటంతో? చాలా సినిమాల్లో అవకాశాలు అందుకున్నాడు. స్టార్ హీరోల చిత్రాల్లోనూ కీలక భాగస్వామిగా మారాడు. దీంతో హీరోగానూ ప్రమోట్ అయ్యాడు. అలాగని హీరో పాత్రలకే పరిమితం కాలేదు. కెరీర్ ను నిలబెట్టిన పాత్రలు పోషిస్తునే ప్రధాన పాత్రల్లోనూ కొనసాగుతున్నాడు. 'మల్లేషం' ,'బలగం','కోర్టు' విజయం దర్శికి నటుడిగా అతడి స్థాయిని రెట్టింపు చేసిన చిత్రాలు. అప్పటికే హీరోగా కొన్నిపాత్రలు పోషించాడు. కానీ వాటితో అంతగా కనెక్ట్ కాలేదు. కానీ 'కోర్టు'లో లాయర్ పాత్రతో తనదైన మార్క్ వేయడంతో ప్రియదర్శి కెరీర్ కు మరింత కలిసొచ్చింది. ఆ జానర్ చిత్రాలు ..పాత్రలకు దర్శి పర్ఫెక్ట్ నటుడనిపించింది. తాజాగా ప్రియదర్శి హీరోగా నటించిన'ప్రేమంటే' చిత్రం రిలీజ్ కు రెడీ అవుతుంది. ఈ సందర్భంగా నటుడిగా తన ప్రయాణం ఎలా సాగుతుందన్నది రివీల్ చేసాడు.పోషించే పాత్రలకీ..సొంత వ్యక్తిత్వానికి సంబంధం లేనప్పుడే తన నుంచి ప్రయోగాత్మక చిత్రాలు వస్తుంటా యన్నాడు. 'మల్లేషం', 'బలగం', 'కోర్టు' లాంటి చిత్రాలు అలా వచ్చినవే అన్నాడు. తన ఐడియాలజీని ఎక్కడా తన పాత్రలపై రుద్దనన్నాడు. అలాంటి ఆలోచనే తన బుర్రలోకి రానివ్వనన్నాడు. చాలా మంది దర్శకులు తన వద్దకు వచ్చి మీ స్టైల్లో సినిమా చేద్దామని అడుతారన్నాడు. కానీ తనకేం స్టైల్ లేదని..మీరు తీసుకున్న పాత్రల నుంచి ఓ స్టైల్ ఉంటుందని..అలాగే ఓ సినిమా చేద్దామని చెబుతానన్నాడు. కథల విషయంలో తన ఆలోచన ఎప్పుడూ అలాగే ఉంటుందన్నాడు. ఈ ఏడాది ప్రియదర్శి నటించిన ఆరు సినిమాలు రిలీజ్ అయ్యాయి. వాటిలో నాలుగు చిత్రాలు హీరోగా నటించినవే. అయితే వీటిలో 'కోర్టు' మంచి విజయం సాధించింది. గత సినిమా 'మిత్రమండలి'పై చాలా ఆశలు పెట్టుకున్నాడు కానీ వాటిని అందుకోవడంలో విఫలమైంది. రామ్ చరణ్ హీరోగానటించిన 'గేమ్ ఛేంజర్' లో కీలక పాత్ర పోషించాడు. కానీ ఈ సినిమా కూడా ఫ్లాప్ అయింది. అలాగే '28 డిగ్రీస్ సెల్సియస్' లో నూ ఓ కీలక పాత్ర పోషించాడు. ఇది యావరేజ్ గా ఆడింది. త్వరలోనే 'ప్రేమంటే' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు.


## ఏలియన్ వలలో చిక్కిన తమన్నా.. కాపాడేదెలా?

: తనదైన గ్లామ్, డ్యాన్స్ మూవ్స్ తో కుర్రకారు గుండెల్లో గుబులు పుట్టించే అందాల భామ తమన్నా ఇప్పుడు ఏలియన్ చేతికి చిక్కింది. ఇప్పుడు ఏలియన్ వల నుంచి విడిపించడం ఎలా?.. ఇదిగో ఇక్కడ తమన్నా ఫ్యాషన్ సెన్స్ చూశాక, యూత్ ఫీలింగ్ ఇది. ప్రయోగాలు చేయనిదే కొత్తదనం సాధ్యపడదు. ఫ్యాషన్ ప్రపంచంలో సృజనాత్మకతకు అంతూ దరీ లేదనడానికి ఇది ఒక చక్కని ఉదాహరణ. తాజాగా తమన్నా ఎంపిక చేసుకున్న ఆల్ బ్లాక్ డిజైనర్ డ్రెస్ చూడగానే, ఎవరు ఈ ఏలియన్ సుందరి? అనే సందేహం కూడా కలుగుతుంది. ఇతర గ్రహం నుంచి ఈ భూమ్మీదికి వచ్చిందా? అంటూ మాట్లాడుకునేంత ట్రిక్కీగా కనిపిస్తోంది.వండోరా గ్రహం మీద దిగిన ఏలియన్ కన్యలాగా కూడా కనిపిస్తోంది! అంటూ అభిమానులు కామెంట్ చేస్తున్నారు. మొత్తానికి తమన్నా ప్రయోగం సూపర్‌హిట్ అయింది. ప్రస్తుతం ఈ యూనిక్ లుక్ ఇంటర్నెట్ తుఫాన్ లా దూసుకెళుతోంది. తమన్నా కెరీర్ మ్యాటర్ కి వస్తే, అటు ఉత్తరాది సహా దక్షిణాది సినిమాలతో కెరీర్ రన్ కొనసాగిస్తోంది. ప్రస్తుతం నాలుగు సినిమాలతో మిల్కీ వైట్ బ్యూటీ




తమన్నా బిజీ బిజీగా ఉంది. అజయ్ దేవగన్ సరసన రేంజర్ అనే చిత్రంలో నటిస్తోంది. రోమియో, వివాన్ అనే చిత్రాలతోను బిజీగా ఉంది. రోహిత్ శెట్టి దర్శకత్వం వహిస్తున్న యాక్షన్ డ్రామాలోను తమన్నా నటిస్తోంది.



## 40లో రూ.20 కోట్లు... ఇది నయనతారకే చెల్లింది!

లేడీ సూపర్ స్టార్ నయనతార 2003లో 'మనస్సినక్కరే' అనే మలయాళ సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. మలయాళంలో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చినప్పటికీ ఈ అమ్మడు ఎక్కువగా తమిళ్ సినిమాలు చేసింది. తమిళ్‌లో ఈమె చేసిన అయ్యా, చంద్రముఖి సినిమాలతో ఒక్కసారిగా స్టార్‌డం దక్కించుకుంది. గజిని సినిమాతో వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం రాలేదు. తమిళ్ లో బిజీగా ఉన్న సమయంలోనే తెలుగులో ఈ అమ్మడు లక్ష్మి సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. నయనతార టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చి దాదాపుగా ఇరవై సంవత్సరాలు అవుతుంది. ఇక ఈమె ఇటీవలే 41 ఏళ్ల వయసులో పడింది. సాధారణంగా హీరోయిన్స్ నాలుగు పదుల వయసులో పడితే ఆఫర్లు తగ్గుతాయి, ప్రేక్షకులు ఆసక్తి తగ్గిస్తారు. కానీ ఈమె విషయంలో మాత్రం అలా జరగడం లేదు. నాలుగు పదుల వయసులోనూ ఈమె జోరు ఏమాత్రం తగ్గలేదు.వరుస సినిమాలతో నయనతార బిజీ బిజీ గత పదేళ్ల కాలంగా నయనతారకు రాజయోగం అన్నట్లుగా టైం నడుస్తుంది అని ఆమె అభిమానులు మాట్లాడుకుంటూ ఉన్నారు. లేడీ ఓరియంటెడ్ సినిమాలు చేసినా, హీరోలకు జోడీగా హీరోయిన్‌గా సినిమాలు చేసినా కూడా ఈమెకు సక్సెస్‌లు పడుతున్నాయి. ఒకవేళ ఈమె నటించిన సినిమాలు ఫ్లాప్ అయినా కూడా ఆ ప్రభావం లక్కీగా ఈమె పై పడటం లేదు. అందుకే ఇప్పటికీ నయనతార సౌత్‌లో నెం.1 హీరోయిన్‌గా దూసుకు పోతుంది. ఈ మధ్య వస్తున్న



హీరోయిన్స్ పదేళ్లు ఉంటే గొప్ప విషయం అన్నట్లుగా ఉంది. ఆ మధ్య వచ్చిన రకుల్ ప్రీత్ సింగ్, పూజా హెగ్డే మరికొందరు ఒక్కసారిగా వెలుగు వెలిగి కనిపించకుండా పోయారు. కానీ నయనతార మాత్రం రెండు దశాబ్దాలు దాటినా, ఆమె వయసు నాలుగు పదులు దాటినా ఇప్పటికీ సినిమాలతో బిజీగా ఉంది. సినిమాలు చేయడం అంటే ఏదో అల్లాటప్పా సినిమాలు వరుసగా ఈమె చేయడం లేదు. రష్మిక, శ్రీలీల పారితోషికం.. నయనతార చేసే ప్రతి సినిమా పెద్ద బడ్జెట్ సినిమా, క్రేజీ మూవీ అయ్యి ఉంటుంది. అంతే కాకుండా టాలీవుడ్‌లో ఈమె తీసుకుంటున్న పారితోషికం హాట్ టాపిక్‌గా ఉంది. ప్రస్తుతం టాలీవుడ్‌లో టాప్ హీరోయిన్స్ అంటే రష్మిక, శ్రీలీల మరో ఇద్దరు ముగ్గురు హీరోయిన్స్ పేర్లు వినిపిస్తాయి. వారు తీసుకుంటున్న పారితోషికంతో పోల్చితే నయనతార దాదాపుగా మూడు నాలుగు రెట్లు అధికంగా పారితోషికం అందుకుంటుంది అనేది ఇండస్ట్రీ వర్గాల టాక్. ఆ మధ్య ఒక సీనియర్ స్టార్ హీరో సినిమాకు గాను నయనతార ఏకంగా రూ.20 కోట్ల పారితోషికం అందుకుంటుంది అంటూ వార్తలు వచ్చాయి. అందులో నిజం ఎంత అనేది క్లారిటీ లేదు. కానీ ఆమె ఆ స్థాయి పారితోషికం అందుకోగల స్టార్‌డం ఉన్న నటి అంటూ మీడియా వారితో పాటు ఇండస్ట్రీ వర్గాల వారు, ప్రేక్షకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆ పారితోషికం నిజమే కావచ్చు అనే అభిప్రాయం ను చాలా మంది వ్యక్తం చేశారు. చిరంజీవి, బాలకృష్ణలతో నయనతార సినిమా మంది స్టార్ హీరోయిన్స్ రెండు మూడు కోట్ల పారితోషికం అందుకుంటున్నారు. కానీ సౌత్ లో ఒక్క నయనతార పారితోషికం అందుకుంటుంది అంటూ ఒక జాతీయ మీడియా తన కథనంలో పేర్కొంది. నయనతారకు ఉన్న క్రేజ్, ఆమె ప్రజెన్స్ తో సినిమా స్థాయి పెరగడం వల్ల ఫిల్మ్ మేకర్స్ ఈమెకు ఎంత పారితోషికం అయినా ఇచ్చేందుకు రెడీ అంటున్నారు. ఇతర భాషలతో పోల్చితే తెలుగు ఫిల్మ్ మేకర్స్ ఈమెకు మరింత పారితోషికం ఇచ్చేందుకు ముందుకు వస్తున్నారట. ప్రస్తుతం చిరంజీవితో అనిల్ రావిపూడి దర్శకత్వంలో మన శంకర వరప్రసాద్ గారు సినిమాలో నటిస్తున్న నయనతార, ఇటీవలే బాలకృష్ణ, గోపీచంద్ కాంబో మూవీలో హీరోయిన్‌గా ఎంపిక అయింది. ఆ సినిమాలో రాణి పాత్రలో నయనతార కనిపించబోతుందని అధికారికంగా ప్రకటన వచ్చింది.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**